


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 257, పేజీలు - 09

మంగళవారం, డిసెంబర్ 26, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### రేవంత్ రెడ్డితో మెగాస్టార్
# చిరంజీవి భేటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కలుసుకున్నారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ నివాసానికి వెళ్లిన చిరంజీవి ఆయనతో భేటీ అయ్యారు. దాదాపు గంటసేపు వీరిద్దరూ పలు అంశాలపై చర్చించుకున్నారు. తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక టాలీవుడ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తొలి ప్రముఖుడు చిరంజీవి మాత్రమే. దీంతో వీరిద్దరి భేటీలో చర్చించిన అంశాలపై ఆసక్తి నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎన్నికయ్యాక చిరంజీవి బావమరిది అల్లు అరవింద్ తొలిసారి 6లో

# మరో యుద్ధానికి సిద్ధం
### - స్వయంగా రంగంలోకి గులాబీ బాస్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ లోక్‌సభ ఎన్నికలపై ఇప్పటి నుంచే కాన్సంట్రేట్ చేశారు. గాయం నుంచి కోలుకుంటున్న గులాబీ బాస్ లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతకు వ్యూహ రచన చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చకపోవడమే ఓటమికి ఒక ప్రధాన కారణంగా గుర్తించిన బీఆర్ఎస్ అధినేత లోక్‌సభ సమరంలో అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పార్లమెంట్ సమరంలో గెలుపు గుర్రాలను దించేందుకు కసరత్తు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో డబుల్ డిజిట్ స్థానాలు సాధించాలని భావిస్తున్నారు.

#### సిట్టింగుల మార్పు.?

తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్‌కు 9 మంది సిటింగ్ ఎంపీలు ఉన్నారు. వీరిలో ఆరుగురిని మార్చే యోచనలో గులాబీ భవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సిటింగ్‌లకు సీట్లు ఇవ్వడంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయామనే భావనలో కేసీఆర్ ఉన్నారు. అందుకే సిటింగ్ ఎంపీలలో మార్పు తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ముగ్గురు సిట్టింగ్‌లకు మాత్రం టికెట్ కన్ఫర్మ్ చేశారని సమాచారం. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆ స్థానం నుంచి పోటీ చేసి జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని కేసీఆర్ భావిస్తున్నారు. కేంద్రంలో హంగ్ వస్తే కీలక 6లో

### క్రిమినల్‌లా బిల్లులకు
# రాష్ట్రపతి ఆమోదం
### - ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్ ఆమోదించిన మూడు క్రిమినల్ లా బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఆమోద ముద్ర వేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులకు ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లులు చట్టాలుగా మారాయి. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ), ఎవిడెన్స్ యాక్ట్ లకు ప్రత్యామ్నాయంగా ఈ మూడు బిల్లులను కేంద్ర ప్రభుత్వం వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టింది. వీటిపై హోంశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పలు సూచనలు చేయడంతో బిల్లులను కేంద్రం వెనక్కితీసుకుంది. తర్వాత బిల్లులను సవరించి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో సభ ముందుకు తెచ్చింది. ఈ బిల్లులను గతవారం పార్లమెంట్ ఆమోదించి పంపగా తాజాగా రాష్ట్రపతి ముర్ము ఆమోద ముద్ర వేశారు. కాగా, దేశంలోని న్యాయ వ్యవస్థను ఈ మూడు చట్టాలు పూర్తిగా మార్చేయనున్నాయి. ప్రతి నేరానికి సంబంధించిన నిర్వచనం, వాటికి విధించే శిక్షల గురించి వివరంగా ఇందులో ప్రస్తావించారు. తొలిసారి ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇచ్చారు. దోషులకు శిక్షలు విధించే విషయంలో మేజిస్ట్రేట్లకు ఉన్న అధికారాలను కొత్త చట్టాల్లో పెంచారు. నేరస్థుడిగా ప్రకటించే విషయంలో వారికి 6లో

# జగన్‌పై కొత్త అస్త్రాలు
### - పీకే, షర్మిల, నెక్స్ ఎవరు.?



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ఎన్నికల రాజకీయం అనూహ్యంగా మారుతోంది. జగన్ తన అధికారం మరో విడత నిలబెట్టుకోవటానికి కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. జగన్ ను ఓడించటమే లక్ష్యంగా చంద్రబాబు, పవన్ అడుగులు వేస్తున్నారు. బీజేపీ వైఖరి తేలాల్సి ఉంది. కాంగ్రెస్ ఈ సారి ఏపీ పైనా ఫోకస్ చేస్తోంది. ఇదే సమయంలో జగన్ టార్గెట్ గా ఏపీ రాజకీయం వేడెక్కుతోంది. ఈ సమయంలో వైసీపీ పైన పై చేయి సాధించేందుకు చంద్రబాబు మైండ్ గేమ్ ప్రారంభించారు.

#### కొత్త వ్యూహాలు

ఏపీలో సీఎం జగన్ వర్సస్ చంద్రబాబు వ్యూహాలు ఆసక్తి కరంగా మారాయి. టీడీపీ, జనసేన 6లో

# ఎన్నికల వేళ జగన్ కొత్త పథకాలు
### - మహిళలకు వరాలు - రైతు రుణమాఫీ.?



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి జగన్ సంచలన నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. అధికారం నిలబెట్టుకోవటమే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రతిపక్షాలకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారు. పొత్తులతో జగన్ ఓటమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఏకం అవుతున్న వేళ జగన్ సంక్షేమమే అస్త్రంగా బరిలోకి దిగుతున్నారు. మరిన్ని పథకాల ప్రకటన పైన కసరత్తు జరుగుతోందని సమాచారం. రైతులు, మహిళలే లక్ష్యంగా సంక్రాంతి వేళ కీలక ప్రకటనకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

#### జగన్ కొత్త అస్త్రాలు

ముఖ్యమంత్రి జగన్ వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు. ప్రతిపక్షాలన్నీ కలిసి వచ్చినా తాను సింగిల్ గానే పోటీ చేస్తానని ప్రకటించారు. ఇదే సమయంలో తాను అమలు చేసిన సంక్షేమమే తనను గెపిస్తుందని విశ్వసిస్తున్నారు. అటు ప్రతిపక్షాలు పొత్తులతో జగన్ ను ఓడించాలనే లక్ష్యంతో వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఈ సమయంలో జగన్ వారి పపైన ఎన్నికల అస్త్రాలను సిద్ధం చేస్తున్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా పార్టీ నేతలతో జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. భవిష్యత్ లో సరి కొత్త పథకాలు తీసుకొస్తున్నట్లు సూచన ప్రాయంగా వెల్లడించారు. వివక్ష లేని సుపరిపాలన తన లక్ష్యమని స్పష్టం చేసారు. నమ్మకం రెట్టింపు అయ్యేలా పని చేస్తున్నామని జగన్ చెప్పుకొచ్చారు.

#### రైతు రుణ మాఫీ


సామాజిక - ప్రాంతీయ సమీకరణాలను పక్కాగా అమలు చేస్తున్న సీఎం జగన్ మరో కొత్త వరం ప్రకటనకు సిద్ధం అవుతున్నట్లు అధికార పార్టీలో ప్రచారం సాగుతోంది. ఎన్నికల ముందే రైతు రుణమాఫీ ప్రకటన దిశగా అడుగులు వేస్తున్నట్లు పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. రైతులను మరింత దగ్గర చేసుకోవటంతో పాటుగా..ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేయాలని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో రైతులకు సంబంధించి రుణమాఫీ పైన ఆలోచన జరుగుతోందని పార్టీ 6లో

# మోదీ చేతికి ఆ చిట్టా
### - నేడే ఢిల్లీకి సీఎం రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి దేశ రాజధానికి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ దఫా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. దీనికి అవసరమైన అపాయింట్‌మెంట్ కూడా లభించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయనతో పాటు ఢిల్లీ వెళ్తారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రధాని మోదీతో భేటీ కాబోతోండటం ఇదే తొలిసారి. ఇది మర్యాదపూరక భేటీగా భావిస్తోన్నారు. అదే సమయంలో- రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కొన్ని కీలక అంశాలు, ప్రతిపాదనలను మోదీకి అందజేస్తారని చెబుతున్నారు. ఏపీ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీల అమలు విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రధాని వద్ద ప్రస్తావిస్తారని సమాచారం. బయ్యారం ఉక్కు 6లో

# కీలక దశలోకి ఆదిత్య ఎల్1
### - హాలో ఆర్బిట్‌లోకి వెళ్లేందుకు కౌంట్ డౌన్ మొదలు



బెంగుళూరు (ప్రశ్న న్యూస్) సూర్యుడి రహస్యాలను తెలుసుకునేందుకు ఇస్రో ప్రయోగించిన వ్యోమనౌక ఆదిత్య ఎల్ 1 కీలక దశలోకి ప్రవేశించింది. దాదాపు 15 లక్షల కిలోమీటర్ల ప్రయాణం తర్వాత తుది దశలోకి ఎంటరైంది. భూమికీ, సూర్యుడికీ మధ్యన ఉన్న లాగ్రేంజ్ పాయింట్ లోకి ఈ నౌకను పంపడం ఇప్పుడు మిగిలి ఉంది. అయితే అంతకంటే ముందే దీని వృత్తాకార కక్ష్యలోకి ఆదిత్య ఎల్ 1ను పంపేందుకు ఇస్రో సిద్ధమవుతోంది. అత్యంత కీలకమైన ఈ ప్రక్రియకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది.అంతరిక్షంలోని శీతల శూన్యంలో 15 లక్షల కిలోమీటర్లకు పైగా సాగిన ఆదిత్య ఎల్ 1అంతరిక్ష నౌక తన ప్రయాణంలో చివరి దశలోకి చేరుకుంది. ఇస్రో సెప్టెంబరు 2, 2023న శ్రీహరికోట నుంచి ఈ అంతరిక్ష నౌకను ప్రయోగించింది. దీన్ని ఫైనల్ గా ఎల్ 1లోకి చొప్పించడం అనేది మిషన్ లో క్లిష్టమైన దశ. దీనికి ఖచ్చితమైన నావిగేషన్, నియంత్రణ అవసరం. ఆదిత్య ఎల్ 1 కొత్త కక్ష్యలోకి వెళ్లే ముందు నాలుగు భూమి కక్ష్యల్లో తిరిగింది.ఇప్పుడు హాలో కక్ష్యలోకి ఆదిత్య ఎల్ 1 ప్రవేశించాల్సి ఉంది. ఈ ప్రక్రియను చాలా క్లిష్టంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఎక్కడ 6లో

# క్రిస్మస్ వేడుకల్లో సీఎం జగన్
### - రాష్ట్రప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



కడప (ప్రశ్న న్యూస్) ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మూడు రోజుల కడప పర్యటనలో భాగంగా మూడో రోజు క్రిస్మస్ సందర్భంగా కడపలోని పులివెందులలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ఇడుపులపాయ నుండి బయలుదేరి 8.50 నిమిషాలకు పులివెందులలోని భాకరా పురం హెలిపాడ్ కు చేరుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అక్కడ నుండి నేరుగా సీఎస్ఐ చర్చి కి వెళ్లారు. పులివెందులలోని సీఎస్ఐ చర్చి లో సీఎం జగన్ తో పాటు, వైయస్ విజయమ్మ తదితరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం సీఎం జగన్, వైయస్ విజయమ్మ కేక్ కట్ చేశారు. క్రిస్మస్ 6లో

### లోక్‌సభ ఎన్నికల్లో
# బీఆర్ఎస్ రేసులో ఉండదు
### - బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని అసెంబ్లీకే తెలంగాణ ప్రజలు వద్దనుకుంటే ఇక పార్లమెంట్ కు ఎందుకు ఓటేస్తారని తెలంగాణ బీజేపీ ముఖ్య నేత బండి సంజయ్ ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పోటీదారు కానేకాదన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో 6లో

### సన్‌బర్న్ వివాదంలో బుక్‌మైషో
# నిర్వాహకులపై కేసు
### - ఈవెంట్‌కు అనుమతి లేదన్న సీపీ మహంతి




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి నగరంలో 'సన్ బర్న్' పేరిట నిర్వహించ తలపెట్టిన ఈవెంట్ వివాదంలో బుక్ మై షో నిర్వాహకులపై కేసు నమోదైంది. అసలు అనుమతి ఇవ్వని ఈ కార్యక్రమానికి ఆన్ లైన్ లో టికెట్లు విక్రయించడంపై సీఎం రేవంత్ రెడ్డి 6లో

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని సి.ఎస్.ఐ వెస్లీ చర్చ్ , జీవ జలముల చర్చి లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి రాజి రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు అందరూ సంతోషంతో క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని క్రీస్తు పుట్టిన రోజున క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసుక్రీస్తుకు ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోనర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రషీద్, రాధ క్రిష్ణగౌడ్, నర్సాపూర్ మండలం ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ శ్రీశైలం యాదవ్ మల్లేష్ యదవ్, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా క్రిస్మస్ వేడుకలు

### జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ పట్టణంలో గల సి.ఎస్.ఐ. చర్చ్ లో ప్రతిష్టాత్మకంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు భారీ పోలీసు బందోబస్త్ నడుమ ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ అన్నారు. ఈ సంధర్భంగా జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా మెదక్ పట్టణంలో గల ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిని చూసేందుకు, ప్రార్థనలు జరిపేందుకు భక్తులు సందర్శించడం జరిగిందని, ఈ జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా, ఇబ్బందులు పడకుండా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో వేడుకలు జరుపుకున్నారు అని తెలిపినారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో, ట్రాఫిక్ నియంత్రణలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పిక్ పాకెటింగ్, స్నాచింగ్ లాంటివి జరగకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవడం జరిగిందని, అలాగే తప్పిపోయిన చిన్నపిల్లల గురించి పోలిస్ కంట్రోల్ రూమ్ కుడా ఏర్పాటు చేసి తప్పిపోయిన చిన్నపిల్లలను సురక్షితంగా వారి తల్లితండ్రులకు, బందువులకు అప్పజెప్పటం జరిగిందని, పటిష్టమైన భద్రతా చర్యల కారణం ఎలాంటి అవాచనీయ సంఘటనలు జగలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలిస్ సిబ్బందిని అభినందించారు.

## ప్రజా పాలన పై టెలి కాన్ఫరెన్స్ కలెక్టర్ రాజర్షి షా,



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు సంబంధిత అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని అందుకోసం జిల్లా వ్యాప్తంగా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా.సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు,రమేష్ జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను నియమించి, మహాలక్ష్మి , గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం, 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు, రెండు ధాపాలుగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు,ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని, జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ పథకాన్ని అత్యంతప్రతిష్టాత్మకంగాచేపట్టిందన్నారు,దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారికి కావలసిన కుర్చీలు, టెంట్లు, త్రాగునీరు, మహిళలకు పురుషులకు వేరువేరుగా క్యూలైన్లల్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు,ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు ప్రతి గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు,ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు,గ్రామస్థాయిలో, గ్రామపంచాయతీ పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలోకార్యక్రమాలునిర్వహించాలన్నారు, కార్యక్రమాలు నిర్వహించబోయేతేదీలుసమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు,దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా యువజన సంఘం కార్యదర్శి అన్నం సాయి కిరణ్ ఇంట్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఈ పూజా కార్యక్రమంలో సకినాల సాయికుమార్, శ్రీధర్ గుప్త, మణికంఠ సేవా సమితి ప్రధాన కార్యదర్శి దారం వెంకటేష్ గుప్త, నరేష్ గుప్త, రామకృష్ణ గుప్త, గురు స్వామి వరకవి నాగరాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీర్వాదం అందరికీ ఉండాలని 41 రోజులు మాల ధరించిన అయ్యప్ప స్వాములు కట్టిన దీక్షతో అయ్యప్ప దీక్ష స్వీకరిస్తారని, ఉదయం సాయంత్రం వేళలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తి తో పూజా కార్యక్రమంలో పాల్గొనే అయ్యప్ప స్వాములకు, భక్తులకు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త కోరారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని పూజారి ఆచార్య ఆత్రేయ భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జగిత్యాల పట్టణంలో ఆగని చోరీలు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) పట్టణంలోని సాయి రాం నగర్ లో తాళాలు వేసి ఉన్న ఇంటిని, పక్క పక్కనే వున్న నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది.అందులో ఓ దుకాణం కాగా, ఇళ్లలో ఎవరు లేని సమయంలో దొంగలు దోపిడికి పాల్పడ్డారు. బాధితులు అందించిన సమాచారం మేరకు జగిత్యాల టౌన్ పీఎస్ నేతృత్వంలో క్లూస్ టీం తో వివరాలు సేకరిస్తున్నారు. ఇటీవల బ్రాహ్మణ వాడ లో జరిగిన విషయం మరవకముందే దొంగలు బీభత్సం ఆందోళన కలిగిస్తోంది. దొంగలు బీభత్సం సృష్టిస్తున్న సంబంధించిన పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు వదిలి ఊరేళ్ళంటే జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన పోలీసులు నిఘా పెంచి దొంగతనాల నియంత్రణ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. జిల్లా పోలిస్ యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని టౌన్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చూస్తుండగానే కాలిపోయిన బైక్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో బైక్ పూర్తిగా దగ్ధమయ్యింది. ఓ షాపు ముందు పార్క్ చేసిన బైక్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బైక్ పూర్తిగా కాలిపోయింది. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కాలిపోయిన బైక్ పట్టణంలోని 28 వ వార్డు శ్రీ రామ్ నగర్ లో యూసుఫ్ అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బైక్ కాలిపోవడానికి గల కారణాలపై ఆరాదీస్తున్నారు. పార్క్ చేసిన బైక్ నుంచి మంటలు చెలరేగడంతో ఎవరైనా ఆకతాయిలు చేశారా? లేక నిజంగానే ప్రమాదవ శాత్తు జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వల్ప అస్వస్థత



హైదరాబాద్( ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయన జ్వరంతో బాధపడు తున్నారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలోనే డాక్టర్లు వైద్య పరీక్షలతో పాటు ఆర్టీపీసీ ఆర్ టెస్టు కూడా చేయను న్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా దేశంలో కరోనా కొత్త వేరియంట్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జేఎన్-1 అనే న్యూ వేరియంట్ చాపకింద నీరులాగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సడన్‌గా అనారోగ్యం బారినపడటం ప్రజలను, కాంగ్రెస్ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తోంది. జలుబు, దగ్గు, జ్వరం రావడంతో కొవిడ్ టెస్టులు చేస్తున్నట్లు సమాచారం.ఒక వేళ సీఎంకు కరోనా పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారణ అయితే ఇటీవల ఆయనతో సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు కూడా టెస్టులు చేయించుకోనున్నారు.

## ఘనంగా క్రిస్మస్ ప్రార్థనలు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలోని సి ఎస్ ఐ వెస్లీ చర్చ్ లో సంప్రదాయబద్దంగా క్రిస్మస్ ప్రార్థనలు ప్రారంభమైయ్యాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పట్టణానికి చెందిన భక్తులే కాకా సమీప గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆలయంలో అందరిని ఆకట్టుకునేలా రంగుల రంగుల బెలూన్లతో అలంకరించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో పాటు పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు పాల్గొంటారని పార్టీ ప్రతినిధులు వెల్లడించారు.

## శ్రీశైలం మల్లన్న భక్తులకు ఇక మార్గం సుఖమయం



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)శ్రీశైలం దేవస్థానం కి వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యపై శ్రీశైల దేవస్థానం కార్యాలయంలో పత్రికా విలేకరులతో సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వాహన అధికారి డి.పెద్దిరాజు,ఆత్మకూరు డిఎస్పి ఏ. శ్రీనివాసరావు మరియు శ్రీశైల దేవస్థానం సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొని భవిష్యత్తులో శ్రీశైల దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా భక్తులకు సౌకర్యాలు కల్పించాలని వారు విలేకరుల నుంచి తగు సలహాలు స్వీకరించి అనంతరం వాటిని ఆచరణలో పెట్టే విధంగా అధికారులను ఆదేశించి భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించే విధంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన సలహాలు దేవస్థానం దేవస్థానం అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ విధంగా కు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా భక్తులకు పార్కింగ్ ప్రదేశాలను సైన్ బోర్డులను భక్తులు వచ్చే రోడ్లను పెంచే విధంగా చూస్తామని భవిష్యత్తులో భక్తులకు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చి ప్రశాంతంగా వెళ్లేటట్టుగా చూస్తామని ఈ విలేకరుల సమావేశంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి డిఎస్పీఏ శ్రీనివాసరావు తెలియజేయడం జరిగింది.

## కలెక్టర్ నిర్వాకం.. అటెండర్‌తో బూట్లు మోపించిన జిల్లా కలెక్టర్



భూపాలపల్లి (ప్రశ్న న్యూస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. అటెండర్‌తో జిల్లా కలెక్టర్ తన బూట్లు మోపించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలోకి కలెక్టర్ బూట్లతో వచ్చారు.ప్రార్థన మందిరంలోకి బూట్లతో వెళ్లడం సరికాదని గ్రహించి, అటెండర్ చేతికి కలెక్టర్ తన బూట్లను ఇచ్చారు. కార్యక్రమం పూర్తయ్యే వరకూ బూట్లను పట్టుకునే నిల్చున్నాడు ఆ అటెండర్. ప్రస్తుతం ఈ ఘటన సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది.

## కాంగ్రెస్ మంత్రులకు సవాలుగా మారనున్న సింగరేణి ఎన్నికలు



పెద్దపెల్లి (ప్రశ్నా న్యూస్) తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి మొదటి నెలలోనే తొలి అగ్ని పరీక్ష ఎదురుకాబోతోంది. ఈ నెల 27న జరిగే సింగ రేణి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్ టియుసి సంఘం గెలు పుకోసం పార్టీ కృషి చే స్తోంది. గతంలో రెండు పర్యా యాలు విజయం సా ధించిన బిఆర్ఎస్ అను బంధ బొగ్గుగని కార్మిక సంఘం మరోసారి గెలిచి హ్యాట్రిక్ కోట్టేందుకు ఉవ్వి ళ్లూరుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్, సిపిఐ ఈ ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేస్తూ కలబడటం ఆసక్తిని రేపుతోంది. రాష్ట్రంలో కొమరం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని 11 ఏరియాలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. సింగ రేణిలో ప్రస్తుతం సుమారు 40 వేల మంది కార్మికులు న్నారు. 2017 అక్టోబర్ 5న సింగ రేణి గుర్తింపు సంఘం ఎన్ని కలు జరుగగా ఆ ఎన్నికల లో బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజి కెఎస్, గెలి చింది. అంతకు ముందు 2012లో జరిగిన ఎన్నికల్లో కూడా ఇదే సంఘం గెలిచింది. మరోసారి పాగా వేసేందుకు బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం పోటీ పడుతుండగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అను బంధ సంఘం ఐఎన్టి యుసి కూడా విజయ కేతనం ఎగుర వేసేందుకు ఊవ్విళ్లూరుతోంది. సింగరేణి కార్మికుల్లో సిపిఐ అనుబంధ కార్మిక సం ఘం ఎఐటియుసికి గణనీయ మైనపట్టు ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పొత్తు పెట్టుకొని పనిచేయ డంతో పాటు పొత్తులో భాగంగా సిపిఐకి కేటా యించిన సింగరేణి హెడ్ క్వార్టర్ అయిన కొత్తగూడెం స్దానంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గెలు పొందారు. అయితే సింగరేణి ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్, సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు వేర్వేరుగా పోటీలో నిల బడ్డాయి.కాగా,ఈ ఎన్నికల్లో పోటీకి దూరం గా ఉండాలని బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం భావిస్తోంది.

# ప్రారంభోత్సవానికి వచ్చి పరేషాన్ పడ్డ ఎమ్మెల్యే లాస్య

- అడుగు అడుగునా సమస్యలే.? - గత ఏడాది డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు తప్పిన లిఫ్ట్ గండం
-ఏడోవ వార్షికోత్సవంలో గతం పునరావృతం ఎక్కాల్సింది నల్గురు, ఎక్కింది పది మంది.?
- ఒక్కసారి షాక్ గురైన ఎమ్మెల్యే లాస్య నందిత - ఇనుపరాడ్లతో లిఫ్టులో నుంచిఎమ్మెల్యేను బయటకు తీసిన ఆసుపత్రి యాజమాన్యం
- అగ్గిపెట్టె లాంటి ఆసుపత్రికివచ్చి ఆగమైన ఎమ్మెల్యేలాస్య.? - షాక్ లో ఎమ్మెల్యే, సాహసంతో సోదరి కేక్ కటింగ్
- విఆర్ ఆస్పటల్ మెట్లపై పదుల సంఖ్యలో పడిపోయిన స్థానికులు - మెట్లు ఎక్కుతుండగా సీనియర్ జర్నలిస్టుకి తప్పిన ప్రమాదం








కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ బోయిన్ పల్లి లో మాజీ మేయర్ సరోజినీ పుల్లారెడ్డి నివాసం ఎదురుగా ఉన్న విఆర్ ఆసుపత్రి ఏడవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత. ఆస్పటల్ యాజిమాని డాక్టర్. నంద కిషోర్ గౌరవప్రదంగా ఎమ్మెల్యే ని ఆహ్వానించి ముందుగా విఘ్నేశ్వరునికి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆ తర్వాత మూడో అంతస్తులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే లాస్య లిఫ్ట్ లో వెళ్తుండగా పరిమితికి మించి లిఫ్టులో ఉండడంతో ఒక్కసారిగా కిందికి రాక పైకి పోక అందరినీ ఇబ్బందులకు గురి చేసింది.విషయం తెలుసుకున్న బిఆరెఎస్ సినియర్ నాయకులు మల్లేష్,ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది సహాయంతో ఇనుపరాడ్లతో లిఫ్టు తలుపులు తొలగించి ఎమ్మెల్యే లాస్యనందితో పాటు నివేదితను సురక్షితంగాబయటికి తీశారు.ఇరుక్కుపోయిన లిఫ్ట్ లో పది నిమిషాలు శ్వాస ఆడగ షాక్ కి గురయ్యారు.హుటాహూటునసంఘటన స్థలానికి ద్వితీయ శ్రేణి నాయకులు చేరుకొని ఎమ్మెల్యే బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఇదేదో తేడాగా ఉందంటూ ఎమ్మెల్యే సోదరి నివేదిత యాజిమాని మూడ్ అవుట్ కాకుండా తానే స్వయంగా మూడో అంతస్తులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేశారు.

అందరికి ఏడో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ మాయదారి కరోనా మళ్లీ విభృభిస్తున్న నేపధ్యంలో హాస్పిటల్ వర్గాలు యుద్దానికి సంసిద్ధంగా ఉండాలని, ప్రజలు ఎంతో నమ్మకంతో వస్తారు. కాబట్టి తగు జాగ్రత్తలు వహించాలి, అలాగే యాజిమాన్యానికి, సిబ్బందికి ఏడో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు ఆరో వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ మాట్లాడుతూ విఆర్ ఆస్పటల్ చుట్టూ పేదలు,నిరుపేదలు రెక్కాడితే గాని డొక్కాడని ప్రజలు ఉన్నారు.వారి పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని ఆస్పటల్ యాజిమాని అందిస్తున్న సేవలను కొనియాడారు.డాక్టర్ నందకిశోర్ మాట్లాడుతూవిఆర్ ఆస్పటల్ ఏడో వార్షికోత్సవం సందర్భంగా క్యాష్ లెస్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు,ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్ కల్గిన వారు నగదు చెల్లించకుండానే వైద్య సేవలు పొందవచ్చుని స్పష్టం చేశారు.త్వరలోనే సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్ వంటి సేవలను కూడా అందుబాటులోకి తీసుకు వస్తామని ఎండీ నందకిశోర్ వెల్లడించారు.అలాగే విపత్తులే కాకుండా మరే ఇత్ర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, నాణ్యమైన వైద్యం ప్రజలకు అందజేస్తున్నట్లు, ముఖ్యంగాపసిపిల్లలకు సంబంధించిన పిర్డీయాజిస్టు చెందిన డాక్టర్లుబోయిన్ పల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సేవలు అందించడంలో నెంబర్ వన్ గా ఉందన్నారు.మల్లేష్ సమయస్ఫూర్తి: ఎమ్మెల్యే లాస్యనందిత లిఫ్ట్ లో ఇరుక్కున్న విషయం తెలుసుకున్న మల్లేష్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆసుపత్రి సిబ్బంది సహాయంతో లిఫ్ట్ తలుపులు తొలగించి దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న వారసులు నివేదిత, ఎమ్మెల్యే లాస్యనందితకి ధైర్యం చెప్పుతూ ఒక్కోరిగా బయటకు రావడానికి దారి సుగమం చేశారు.లిఫ్టులో పది నిమిషాలు నరకం అనుభవించిన పలువురు. దివంగత నేత ఎమ్మెల్యే సాయన్నకు గత ముప్పై ఏళ్లు అనుబంధంతో ఉన్న మల్లేష్. సాయన్న సిండికేట్ బ్యాంక్ ఉద్యోగి,మల్లేష్ కూడా సహా ఉద్యోగి అప్పటినుంచి వారిద్దరి మధ్య స్నేహం మరింత దృఢంగా ఉండేది.సాయన్న మరణాంతరంతో దూరం కాకుండా,వారి కుటుంబంలో ఒకరిగా ఉంటూ మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే లాస్యనందిత గెలుపుకి మల్లేష్ కూడా కారణం.సాయన్న వారసులకు చిన్న ఇబ్బంది ఎదురైనా బాబాయ్ లా ఉంటూ బాధ్యతగా వారిని కనిపెడుతూ ఉంటున్నారు. దివంగత నేత సాయన్న బతికున్నప్పుడు ఆయనతో బాగుపడినవారు ఆ కుటుంబానికి దూరమైనారు.ఏదేమైనా లాస్యనందిత గెలుపుకి, మొన్నటి లిఫ్ట్ ఇబ్బందికి సాయన్న మంచితనమే ఆ కుటుంబానికి శ్రీ రామ రక్ష అని చెప్పకనే చెబుతున్నాయి కొన్ని సంఘటనలు !స్టేచర్ పై రొమాలి రోటీ: విఆర్ ఆస్పటల్ సేవలో అద్భుతంగా విధులు నిర్వహిస్తున్నారు.కానీఅగ్గిపెట్టె లాంటి ఆసుపత్రిలో అన్ని ఇరుకు గదులే, ఎమర్జెన్సీ సమయంలో పేషంట్స్ నీ పైఅంతస్తుకు తరలించాలంటే చుక్కలే ? గతంలో విఆర్ ఆస్పటల్ ఆరోవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసన సభ డిప్యూటీ స్పీకర్ పద్మారావుకే తప్పలేదు లిఫ్ట్ గడ్డం.సంవత్సరం గడుస్తున్నా
లిఫ్ట్ ను బాగుచేయలేదా, ఉన్నదాన్ని నడిపిస్తు,లేని సమస్యలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారా ఆసుపత్రి యాజమాన్యం.క్రితం ఏడాది జరిగిన సంఘటన నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కి తప్పలేదు లిఫ్ట్ తిప్పలు.అదృష్టం ఏమిటంటే ఎమ్మెల్యే కి ఏమి జరుగలేదు.ఓ సమయంలో ఎమ్మెల్యే అసహనానికి గురౌతూ ఆస్పటల్ యాజిమాన్యాని ఎండగట్టారు.మరొ విషయం
క్యాటరర్ సిబ్బంది ఏకంగా రోగులు సంబంధించిన స్టేచర్ పైనే రొమాలి రోటీ చేస్తూ, ఆస్పటల్ అంటేనే శుభ్రతకు నిలయం అలాంటిది సందట్లో సడేమియా లాగా క్యాటరర్ సిబ్బంది రోటీ చేస్తున్న విధానాన్ని చూసి అందరూ ముక్కున వేలు వేసుకున్నారు.ఏదేమైనా ఆసుపత్రి యాజమాన్యం చిన్న చిన్న వాటిపై దృష్టి కేంద్రీకరించాలి,లేని పక్షంలో భవిష్యత్ లో సమస్యలు ఉత్పన్నం అవ్వడానికి కారణం అంటున్నారు స్థానికులు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, బిఆరెఎస్ సినియర్ మహిళా నాయకురాలు నివేదిత, ఆరో వార్డు సభ్యులు పాండు యాదవ్,పలస సంతోష్,గోవింద్, కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ, బండి రమేష్, అజిత్ సింగ్, బోయిన్పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పథకాలు ప్రజలలోకి వెళ్లాలి



మోపాల్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల్ సిర్పూర్ గ్రామంలో వికసిత్ భారత్ ప్రోగ్రాంలో పాల్గొన్నా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఈ కార్యక్రమంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ ఆయుష్మాన్ భారత్, జీరో అకౌంట్, అటల్ బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇంకా చాలా రకాల స్కీములు ఉన్నాయి వాటిని ప్రతి ఒక్కరు వాడుకోవాలని ఆయన అన్నారు. లబ్ధి పొందిన వారి కూడా చూయించి లబ్ధి చేకూరిందని చెప్తున్న లబ్ధిదారుడు ప్రతి ఒక్కరూ మాకు ఇది వచ్చింది అని చెప్తా ఉన్నారు. ఇప్పటివరకు ఈ పథకాలపై అవగాహన లేని వారికి అవగాహన కల్పించడానికి కొరకు ఈ రతం ప్రతి ఊరు ఊరు నా తిరుగుతుందని ధర్మపురి అరవింద్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రూరల్ బిజెపి ఇన్చార్జ్ దినేష్ కులాచారి, సిర్పూర్ సర్పంచ్ ముత్యం రెడ్డి, బిజెపి తదితరులు పాల్గొన్నారు

## కదిలింది రామదండు ప్రతి ఇంటికి అక్షింతలు



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం లో అయోధ్య రామ మందిరంలో పూజించబడినటువంటి అక్షింతలను ప్రతి ఇంటికి చేర్చే కార్యక్రమం గురించి చర్చ జరిగింది.ఈ కార్యక్రమానికి సుమారు వందమంది రామభక్తులు హిందూ సోదరులు పాల్గొన్నారు. జిల్లా ప్రముఖ. దస్తగిరి పాల్గొని ధర్పల్లి, సిరికొండ ఇందల్వాయి, మండల రామదండుతో సలహాలు సూచనలు చేయమని కోరగా భక్తులు వారి కి తెలిసిన విధంగా సలహాలు ఇచ్చిన అందులో నుండి మొత్తానికి ఒక నిర్ణయానికి వచ్చి తమ తమ ఊర్లలో చాటింపు చేసి ప్రజలకు ముందుగా విషయాన్ని తెలుపాలని తద్వారా ఆయా గ్రామాలలో ఉన్న భక్తులు ఒక చోట చేరి మన వాళ్ళందరూ నిష్టతో ఉండి అక్షంతల ఇంట్లో మంగళహారతి లో రెండు దీపాలు వెలిగించుకొని తమ పూజ మందిరంలో ఉన్నటువంటి కొన్ని అక్షింతలను ఆ హారతి పళ్లెంలో వేసుకొని రావాలని ఆయన వారిని కోరారు. ఈ అక్షింతలు మీ ఇంటికి వచ్చినప్పుడు మీ హారతి పళ్లెంలో వేస్తారు వాటిని మనం తీసుకువెళ్లి మన కొడుకుది బిడ్డది బర్డేలు గాని మన పెళ్లిరోజు గాని ఇలాంటి కార్యక్రమాలే కాకుండా ఇంకా ఆశీర్వాదం పొందాలంటే ఈ అక్షింతల్ని తలపై చల్లి ఆశీర్వదిస్తే శ్రీరామచంద్రుడే మనల్ని ఆశీర్వదించినట్టుగా ఉంటుంది కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముక్ దస్తగిరి, మండల ప్రముఖ్ లాబిశెట్టి మహేష్ ,చిలక రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో నేడు శ్రీ స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించబడుతోంది





శ్రీశైలం (ప్రశ్న న్యూస్) ఆరుద్రోత్సవాన్ని ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవం జరిపించబడుతోంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని రాత్రి 10 గంటల నుండి శ్రీ స్వామివారికి మహాన్యాస పారాయణ లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, మరునాడు 27 తేదీన తెల్లవారుజామున శ్రీ స్వామివార్ల ప్రాతఃకాల పూజల అనంతరం నందివాహన సేవ, గ్రామోత్సవం జరిపించబడుతాయి.ఈ ఉత్సవంలో భాగంగా రాత్రి గం.10.00లకు నిర్విఘ్నంగా ఉత్సవం జరగాలని ముందుగా గణపతిపూజ జరిపించబడుతుంది. తరువాత లోక కల్యాణం కోసం నిర్వహించబడే ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికి సుఖసంతోషాలు కలగాలని, సంకల్పం చేయబడుతుంది. అనంతరం మహాన్యాసాన్ని జరిపి శ్రీ స్వామివారికి లింగోద్భవకాల రుద్రాభిషేకం చేయబడుతుంది. పంచామృతాలతోనూ, పలు రకాల ఫలోదకాలతోనూ, ఆలయ ప్రాంగణంలోని మల్లికాగుండ పుణ్యజలంతోనూ ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా జరిపించబడుతుంది. ఆలయ అర్చకులు, వేదపండితులు రుద్రమంత్రాలను పఠిస్తూ ఈ అభిషేకాన్ని నిర్వర్తించడం జరుగుతుంది. తరువాత స్వామివారికి అన్నాభిషేకం, జరిపించబడుతుంది. అనంతరం పలు రకాల పుష్పాలతో, బిల్వదళాలతో స్వామివారికి విశేషపూజలు జరిపించబడుతాయి.కాగా 27వ తేదీన వేకువజామున గం.3.00లకు మంగళవాయిద్యాల అనంతరం గం. 3.30 ని?లకు సుప్రభాతసేవ నిర్వహించబడుతుంది. తరువాత శ్రీ స్వామివార్లకు ప్రాత కాలపూజలను జరిపించిన అనంతరం శ్రీ స్వామివార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడుతాయి. తరువాత ముఖమండప ఉత్తర ద్వారాన్ని తెరచి భక్తులకు ఉత్సవమూర్తుల ఉత్తరద్వార దర్శనం కల్పించబడుతుంది.%ఝ% ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తరద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలోనే నందివాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు జరిపించబడతాయి.తరువాత పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించబడుతుంది.శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం తదుపరి ఉదయం గం.6.00 ల తరువాత భక్తులను దర్శనానికి, ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుంది.

## దమ్మన్నపేట్ గ్రామంలో మల్లయ్య దేవుని వార్షికోత్స వేడుకలు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా,ధర్పల్లి మండలంలో దమ్మన్నపేట్ గ్రామంలో మల్లయ్య దేవుని వార్షికోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని యాదవులు పది సంవత్సరాల క్రితం కేసారం రోడ్డుకు సమీపంలో చెట్టు కింద మల్లయ్య దేవుని విగ్రహాలను నిలుపుకొని ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.ఉదయం బ్రహ్మ ముహూర్తం నుండి పచ్చటి ఆకులతో పందిరి వేసి,మల్లయ్య విగ్రహాన్ని అందంగా ముస్తాబ్ చేసి,మహిళలు గ్రామల నుండి ఊరేగింపుగా పాటలు పాడుతూ, బోనాలఎత్తుకొని, దమరుకం మోగిస్తూ ఆలయం వద్దకు చేరుకొని, నైవేద్యాలు సమర్పించి, పూజలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ శేఖర్ మాట్లాడుతూ తరతరాలుగా గ్రామంలోని యాదవులు ప్రతి సంవత్సరం వార్షి కొత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని, మల్లయ్య ఆలయం కొరకు మాజీ ఎమ్మెల్యే కు వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇటీవలే నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిందని ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని సంప్రదించి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయమని కోరుతామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బొల్లారం చిన్న గంగాధర్ పిండి లావణ్యలు మాట్లాడుతూ ఇటీవల ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆర్ భూపతి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో ఎమ్మెల్యేను కలిసి నిర్మాణానికి మంజూరు ఇవ్వమని కోరుతామని వారన్నారు.మల్లయ్య వార్షికోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వారు తెలిపారు.ఈ ప్రదేశం లో మల్లయ్య, ఎల్లమ్మ, మైసమ్మ,విగ్రహాలను నిలుపుకొని, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాయిడి బక్కన్న, ఉపాధ్యక్షులు నాగుల గంగామోహన్, కార్యదర్శి నాగుల గణేష్, సహాయ కార్యదర్శి పిండి రాజేష్, సభ్యులు గంగమల్లు, గంగాధర్, నరసింహులు, చిన్న గంగారం, రాజ గంగారం, దాసు, మహేష్, మల్లయ్య, గణేష్, రామకృష్ణ, రాజేశ్వర్,రాజేందర్,రవి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంకండి

- ఓడిపోయిన ఎమ్మెల్యేలే అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు
- సెగ్మెంట్ల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి - లోక్‌సభ ఎన్నికల కోసం కేటీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల ఓటమితో కుంగిపోవద్దని, లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. పార్టీ నేతలకు సూచించారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా భేటీలు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ నేతలతో సోమవారం (డిసెంబర్ 25) ఆయన భేటీ అయ్యారు. జనవరి 26 లోగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. పరాజయం చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆయా నియోజకవర్గాల్లో నేతలతో సమన్వయం చేసుకొని విస్తృతంగా పర్యటించాలని సూచించారు. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు మన బీఆర్ఎస్ పార్టీ సుమారు 98,000 ఓట్ల లీడ్ ఉంది. అదే స్థాయిలో, అంతే స్ఫూర్తితో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలి. ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటూ పని చేయాలి' అని చేవెళ్ల ప్రజాప్రతినిధులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తనను చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయమని కేటీఆర్ చెప్పారని ఎంపీ రంజిత్‌రెడ్డి తెలిపారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారని వెల్లడించారు. 'బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొడతాం. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎష్ ఓడిన స్థానాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం' అని రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డితో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, అరెకపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్ హాజరయ్యారు.



## అంగన్ వాడీ వేతనాలు పెంచాలి

అంబేద్కర్ విగ్రహం ముందు అంగన్వాడీల వేతనా లు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని14 వ రోజు నిరవధిక సమ్మె శిబిరంలో అంగన్ వాడి లు కళ్ళకు గంతలు (నల్ల రిబ్బన్తో తో) కట్టుకొని, క్రిస్మస్ కేకును కట్ చేసి, ప్రభుత్వానికి నిరసన తేలిపారు ఈ కార్యక్రమనికి ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి,జానకి అధ్యక్షతన ప్రారంభమైంది కార్యక్రమనీ లో ఉద్దేశించి సీఐటీయూ సీనియర్ నాయకులు.

పీ ఈరన్న . మాట్లాడుతూ 14 రోజులు సమ్మె చేస్తున్న జీతాలు పెంచకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీతాలను పెంచాలని . సిఐటియు.కార్యదర్శులు తిప్పన్నా గోపాల్. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు. వీరారెడ్డి. అజీమ్ ఖాన్ . రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి.ఎఐటియుసి పట్టణ నాయకులు టి వీరేష్ . విజయ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ గారు అంగన్వాడీలకు ఇచ్చిన హామీని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలైన తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాచుటీ ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలి .పెన్షన్స్ సౌకర్యం చివరి జీతం లో 50% ఇవ్వాలి .రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి. సూపర్వైజర్ ప్రమోషన్ కి 50 సంవత్సరాలు పెంచాలి సర్వీసులో చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.

# రోడ్డు ప్రమాదంలో పదిమందికిగాయాలు



**తిరుపతి** తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. టెంపో ట్రావెలర్ ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని డీకొట్టింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ఏలూరు గ్రామం నుంచి అరుణాచలం వెళుతుంటే ప్రమాదం జరిగింది. ప్రయాణికులు పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు.


తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని చిల్లకూరు వద్ద తెల్లవారుజామున కోట క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ఏలూరు గ్రామం నుండి అరుణాచలం వెళుతున్న ఓ టెంపుల్ ట్రావెలర్ ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని డికొట్టింది. పదిమందికి స్వల్ప గాయాలు అయ్యాయి. నలుగురికి ఎక్కువ మోతాదులో దెబ్బలు తగిలాయి. తలలు ఒంటిమీద గాయాలు అందులో ఇద్దరి కాళ్లు చేతులు విరిగిపోయాయి. క్షతగాత్రులను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు...

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఐఎన్టీయూసీకే మద్దతు



**కమాన్ పూర్** సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఐఎన్టీయూసీకే మద్దతు ఇవ్వడం జరుగుతుందని కేంద్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ బత్తుల శంకర్ బొక్కల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆర్జీ 3 ఓసిపి వన్ బేస్ వర్క్ షాప్ లో ఐఎన్టీయూసీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తోపాటు ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల నాయకులు ఇరుగు రాళ్ల శ్రీనివాస్ బొక్కల శ్రీనివాస్ బత్తుల శంకర్లు శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఐఎన్టీయూసీకి పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని వారు శ్రీధర్ బాబుకు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఐఎన్టీయూసీ ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఐఎన్టీయూసీ నాయకుడు శ్రీనివాస రావు గట్టయ్య పివి గౌడ్ పిన్నింటి రాంరెడ్డి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడువైనాల రాజు శివ శంకరయ్య మాతంగి సదానందం ఇరుగు రాళ్ల కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఐఎన్టిసి నాయకులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో తీరని బాత్ రూమ్ సమస్య




**విజయవాడ** ఇంద్రకీలాద్రి అమ్మవారి గుడికి నిత్యం కొన్ని వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. అయితే గతంలో క్యూ లైన్లో బాత్రూంలో నుంచి వాటర్ వస్తుందంటూ ఇచ్చిన వార్తకి హడావుడిగా హడావుడిగా వచ్చి అధికారులు ఆ బాత్రూంలే క్లోజ్ చేస్తాం జరిగింది. ఇప్పటికీ 30 రోజులు పైనే అయిన దాని గురించి పట్టించుకుంటాం మరిచిపోయారు. భక్తులు బాత్రూం కి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదు. దాదాపు 30 రోజులైనా క్యు లైన్లో ఉన్న బాత్రూములు వర్కింగ్ లోకి రాలేదు. దీని గురించి పట్టించుకునే నాధుడే లేడా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడెక్కడ నుంచో నిత్యం వేల సంఖ్యలో వచ్చే భక్తులులో ఆడవాళ్లు ,పిల్లలు ,వృద్ధులు పడే ఇబ్బందిని పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. బాత్రూంలో వర్క్ చెయ్యకపోవటం మూలన క్లోజ్ చేసిన బాత్రూములకు కట్టిన తాడును తెంపుకొని భక్తులు వెళుతున్నారు. దీన్నిబట్టి భక్తులు ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. మళ్లీ పొద్దునకి తాడు కడతాం జరుగుతుంది.ఇలాగే ప్రతిరోజు జరుగుతుంది. భక్తులు బాధని ఎప్పుడుకీ తీరుస్తారో అని ప్రశ్నిస్తున్నారు. మా బాధలు అధికారులు కానీ, ఎవరికి కనపడలేదు వినపడట్లేదు. ఓ అమ్మలగన్నమ్మ మా బాధని నువ్వే పట్టించుకోవాలంటున్న భక్తులు నువ్వే మా బాధలు తీర్చాలంటూ భక్తులు కోరుతున్నారు. .

# కాలువలో యువకుడి మృతదేహం

**ఏలూరు** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం భోగాపురం కాలువ వద్ద అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. మృతుడు ఏలూరు పెన్షన్ లైన్ 46 డివిజన్ అబ్దుల్ (28) గా గుర్తించారు. తండ్రి అబ్దుల్ కలీం తమ కుమారుడిని హతమార్చి భోగాపురం కాలవలు పడేశారని ఆరోపించారు. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యుల వద్ద నుంచి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఏలూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# కల్వరి చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్ ప్రవీణ్**

**- ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే వినోద్**

**బెల్లంపల్లి** బెల్లంపల్లి సమీపంలో గల కల్వరి చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు చర్చిలో పాస్టర్ ప్రవీణ్ సిస్టర్ షారోన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పాస్టర్ ప్రవీణ్ ప్రతి ఏడాది క్రిస్మస్ పండగను పురస్కరించుకొని 50 రోజుల ఉపవాస దీక్ష నిర్వహిస్తారు ఉపవాస దీక్షలు ముగింపు కు భారి స్థాయిలో క్రైస్తవులు పాల్గొని ప్రార్థన చేశారు. ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కారుకూరి రామచందర్ బండి ప్రభాకర్ భూమన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో వీరారెడ్డి

# 23వ ఘనంగా వర్ధంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు**





**బద్వేలు** బద్వేలు రాజకీయాలను కొన్ని దశాబ్దాల పాటు శాసించిన మంత్రి దివంగత వీరారెడ్డి నడిచిన రాజకీయ చరిత్ర అని తెలుగుదేశం నాయకులు అన్నారు. వీరారెడ్డి 23వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అలాగే ఆయన శత జయంతి వేడుకలు కూడా ఇదే సందర్భంగా నిర్వహించారు. వీరారెడ్డి ఫొటోల్లో పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆయన వ్యక్తిగత అభిమానులు సమాధికి పూలమాలలు వేసి నమస్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో నెల్లూరు జిల్లా వెంకటగిరి ఉదయగిరి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి అదే జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ బాబు లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి మనోహర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జ రోశన్న ఆయన శ్రీమతి అరుణ బద్వేల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోమేశుల పార్థసారథి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ తదితరులు బహిరంగ వేదిక మీద మాట్లాడారు. వీరారెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు .రాజకీయాల్లో ఆయన మించిన వారు లేదన్నారు పట్టిన పట్టు వదలకుండా పేదలకు సేవ చేయడమే వీరారెడ్డికి తెలుసు అన్నారు వీరారెడ్డి జీవించి ఉన్నంతవరకు బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చేశారని వారు కీర్తించారు. ఆయన మృతి తర్వాత తెలుగుదేశం పార్టీ బద్వేల్ అసెంబ్లీలో ఒడిదుడుకులు పడుతుందని అయినప్పటికీ ఆయన కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మనవడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీని జరిగే ఎన్నికల్లో గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే రితేష్ కుమార్ రెడ్డి ఈనెల ఏడో తేదీ నుంచి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు బద్వేల్ నియోజకవర్గం లో దాదాపు 300 కిలోమీటర్లు నడిచేందుకు రితేష్ సకల్పించినట్లు వారు తెలిపారు రితేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తున్నట్లు తెలిపారు. విజయమ్మ రితీష్ కుమార్ రెడ్డి పట్టుదల చూస్తుంటే రానున్న ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని వారు పేర్కొన్నారు. బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని వా భారీ ఎత్తున వచ్చి నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి లింగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రితేష్ పాదయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు పాదయాత్రకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి మరోసారి కంచుకోట అవుతుందని ఇందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని పార్టీ అగ్ర నాయకులు మరి మరి కోరారు ఇంకా పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.,36,000 వేల కోట్లను

# దిగమింగిన రాష్ట్ర ప్రభుత్వం

**- పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్**



**ఏలూరు** ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గం, చేబ్రోలు గ్రామపంచాయతీ లో సర్పంచ్ రాందే లక్ష్మి సునీత అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక గ్రామస్తుల సమస్యలు తెలుసుకుని "గ్రామ వికాస పత్రాన్ని" రూపొందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం - వైయస్సార్సీపి నాయకుల ఉపాధి హామీ పథకంగా జగన్మోహన్ రెడ్డి మార్చి వేశాడని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేంద్రం పంపిన రూ.,36,000 వేల కోట్ల నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి తన సొంత అవసరాలకు వాడుకుంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద వచ్చిన 36000 వేలకోట్లు - వైయస్సార్సీపి నాయకుల జేబుల్లోకి వెళ్లినాయి. ఉపాధి హామీ నిధులు రూ.,36000 వేల కోట్లను దిగమింగిన వైయస్సార్సీపీ నాయకులతో ఆ డబ్బులు కక్కిస్తామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ దర్యాప్తు చేయించాలి.

గ్రామపంచాయతీల నిధులు దొంగిలించి, గ్రామాల అభివృద్ధి కుంటూ పడేలా చేసిన వైయస్సార్ ప్రభుత్వం కనుమరుగవ్వడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కడలి గోపాలరావు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పాలడుగు లక్ష్మణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ సలహాదారులు పిల్లి సత్తిరాజు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుల అన్నవరం, రామ సింగవరం సర్పంచ్ అడపా శ్రీనివాస్, గోకవరం సర్పంచ్ నెక్కలుపూడి సురేష్ బాబు, సర్పంచ్ సంది ప్రభావతి సూర్యచంద్రరావు, శనగన రాంబాబు, సర్పంచులు డి.అలకనంద, బి. సింధు, పి. రాధ, కె. సత్యన్నారాయణ, సీహెచ్. శ్రీకాంత్, ఉపసర్పంచ్ దుర్గా భవాని, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు వై వినోదరాజు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకల్లో ప్రముఖులు

**నెల్లూరు** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రార్థన మందిరాల్లో అర్ధరాత్రి నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెల్లూరు పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు మాజీ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్ పొంగూరు నారాయణ మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఏసుప్రభు ఆశీస్సులు అందరికీ ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన బిజెపి నాయకులు

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**



**బద్వేలు** బద్వేలు చెందిన బిజెపి నాయకులు కొందరు కార్యకర్తలు తటస్తులు సోమవారం బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి విజయమ్మ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు చాలాకాలంగా బిజెపిలో ఉన్న రాష్ట్ర నాయకులు నానా బాల వెంకటేశ్వర్లు ఆయనతోపాటు మరికొందరు నాయకులు కార్యకర్తలు ఇంకొందరు తనస్సులు తెలుగుదేశం పార్టీలో చేరారు

ఎలాంటి ఆపేక్ష లేకుండా తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు కార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పార్థసారథి బద్వేలు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి గ్రామీణ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంతు తెలుగుదేశం పార్టీ నేత ఆర్ వెంకట సుబ్బారెడ్డి సీనియర్ జర్నలిస్టు కెపిఎం భాస్కర్ రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ కడప పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు మిత్తికాయల రమణ కొంకుల రాంబాబు కేవీ సుబ్బారెడ్డి జోగి రెడ్డి గారి పల్లె మాజీ సర్పంచ్ బిజీ వేముల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాటేదాన్‌లో రోడ్డు ప్రమాదం






**రంగారెడ్డి** హైదరాబాద్ నగర శివారు కాటేదాన్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన కారు అదుపు తప్పి ఢి వైడర్ ను ఢీ కొట్టి రోడ్డు పై పల్టీలు కొట్టింది. ఘటనలో కారు లో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా మరో ముగ్గురుకి తీవ్ర గాయాలు అయ్యాయి. సీట్ బెల్ట్ పెట్టుకున్నందుకు డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. శంషాబాద్ నుండి డబిరిపూరా వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కుక్కను తప్పించ బోయి కారు ప్రమాదానికి గురైందని సమాచారం.

## నిరుద్యోగులను నిండా ముంచిన

# గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం

**- స్థానికులకే ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్**



**కమాన్ పూర్** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లో సింగిరెడ్డి పల్లి,చందన పూర్,మంగల్పల్లి,పెద్దం పెట్, ముస్త్యాల,సుందిల్ల సింగరేణి ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువత ఈరోజు తెలంగాణ ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల కన్వీనర్ పెర మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఒబి కంపనీలైన అర్ వి అర్,పి సి పటేల్ కంపెనీ యాజమాన్యాలను కలిసి స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని ప్రభావిత గ్రామాల నిరుద్యగ యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే భూములు కోల్పోయి ఉపాధి కోల్పోతున్న ప్రభావిత గ్రామ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తన మన అనుకున్న వాళ్ళకే ఉద్యోగాలు కల్పించారు మరియు ఒక కంపెనీలో ఉద్యోగం కావాలి అంటె 50 నుండి లక్ష వరకు వసూలు చేశారు.అధికారం ఉంది అని వాళ్ళు అడింది ఆట పాడింది పాటగా మారి ప్రభావిత గ్రామ నిరుద్యోగులను నిండా ముంచారు.బి ఆర్ ఎస్ కండువా కప్పుకుంటేనే ఉద్యోగం అంటూ గ్రామాల ప్రజా ప్రతినిదులు బెదిరింపులకు పాల్పడుతూ నియంత పాలన కొనసాగించారు.కనీసం ఇప్పటికైనా గడిల పాలన పోయి ప్రజల పాలన అందించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది ఇకనుండి అయిన పార్టీలకు అతీతంగా ప్రభావిత గ్రామ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు సుందిల్ల ఎం పి టి సి జనగామ హేమలత బుచ్చిబాబు, ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ఈగ ప్రశాంత్, సుందిల్ల మాజీ సర్పంచ్ మర్కా స్వామి,సింగిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు, ముస్త్యాల మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు,ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ముస్త్యాల గ్రామ అధ్యక్షుడు కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ రామస్వామి. ముస్కుల నరేందర్ రెడ్డి,వేముల సతీష్,హరీష్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగ యువకులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల



**ఖమ్మం** నగరంలోని చర్చికాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక ప్రార్థన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చర్చి ఫాదర్, బిషప్ లు ఈ సందర్భంగా ఇద్దరి మంత్రులకు ఆశీర్వచనలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

## రేవంత్ రెడ్డితో మెగాస్టార్ చిరంజీవి భేటీ

శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హైదరాబాద్ లో పలువురు సినీ ప్రముఖులు రేవంత్ కు శుభాకాంక్షలు తెలిపారు. అయితే చిరంజీవి మాత్రం రేవంత్ తో నేరుగా భేటీ అయిన తొలి సినీ హీరోగా నిలిచారు. సోమవారం జరిగిన భేటీలో రేవంత్ రెడ్డి, చిరంజీవి పలు అంశాలపై చర్చించారు. ఇందులో సినీ, రాజకీయ అంశాలున్నట్లు తెలుస్తోంది.తెలంగాణకు తొలిసారి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం టాలీవుడ్ హైదరాబాద్ లో ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి టాలీవుడ్ తరపున కూడా అన్ని విధాలా సహకారం అందిస్తామని చిరు హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో రేవంత్ కూడా ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

## మరో యుద్ధానికి సిద్ధం

భూమిక పోషించవచ్చని ప్రణాళిక వేస్తున్నారు. ఇక సిటింగ్‌లలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర్‌రావుకు మళ్లీ టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వరంగల్, మహబూబాబాద్, జహీరాబాద్, పెద్దపల్లి అభ్యర్థులను మార్చే అవకాశం ఉంది.

### ఓడిన స్థానాల్లో వారికే టికెట్లు

గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓడిన స్థానాల్లో ముగ్గురికి కేసీఆర్ టికెట్లు ఓకే చేశారని ప్రచారం జరుగుతోంది. కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్, నిజామాబాద్ నుంచి కవితల, ఆదిలాబాద్ నుంచి గోడెం నగేశ్‌కు ఈసారి కూడా టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కవిత, వినోద్‌కుమార్ ఇప్పటికే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. సికింద్రాబాద్ నుంచి గత ఎన్నికల్లో తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయికిరణ్ పోటీ చేయగా, వచ్చే ఎన్నికల్లోనూ తిరిగి సాయికిరణ్‌ను పోటీకి దింపాలని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో భువనగిరి నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన బూర నర్సయ్యగౌడ్ బీజేపీలో చేరడంతో ఈ స్థానంలో జిట్టా బాలకృష్ణారెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్ పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. మల్కాజ్‌గిరి నుంచి గత ఎన్నికల్లో పోటీచేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఇక్కడి నుంచి ఎవరిని నిలపాలనే విషయంలో తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. నల్గొండ నుంచి గుత్తా సుఖేందర్‌రెడ్డి లేదా ఆయన కుమారుడు అమిత్‌రెడ్డిని బరిలో దింపే ఛాన్స్ ఉంది.

### మల్కాజ్‌గిరిపై ఫోకస్

బీఆరెఎస్ ఇప్పటివరకు ఒక్కసారి గెలవని లోక్‌సభ స్థానాలపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో బీఆరెఎస్ గెలిచినందునా ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ నేతలకు సూచించారు.

### మోదీ, సోనియా పోటీ చేస్తే

మరోవైపు లోక్‌సభ ఎన్నికల వ్యూహాలపై పార్టీ సీనియర్ నాయకులతో కసరత్తు చేస్తున్న కేసీఆర్ కాంగ్రెస్, బీజేపీ వ్యూహాలపై కూడా కేసీఆర్ ఆరా తీస్తున్నారు. మోదీ, సోనియా తెలంగాణ నుంచి పోటీచేస్తే అప్పుడు బీఆర్‌ఎస్ ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లాలనే దానిపై కూడా కేసీఆర్ సమాలోచనలు చేస్తున్నారు. మహారాష్ట్రలో బీఆరెఎస్‌కు కొంత అనుకూల వాతారణం ఉందన్న భావనలో గులాబీ బాస్ ఉన్నారు. ఆ రాష్ట్రంలో కూడా లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను నిలిపేందుకు కసరత్తు చేస్తున్నారు.

## క్రిమినల్‌లా బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

ఉన్న పరిధిని విస్తృతం చేశారు.అంతేగాక, రాజద్రోహాన్ని నేరాల నుంచి రద్దు చేశారు. బ్రిటిష్ పాలకుడిని సూచించే రాజద్రోహానికి బదులుగా దేశద్రోహం అనే పదాన్ని ఇందులో ఉపయోగించారు. 'రాజ్యానికి వ్యతిరేకంగా చేసే నేరాలు' పేరుతో కొత్త సెక్షన్‌ను అమర్చారు. వేర్పాటు చర్యలు, సాయుధ తిరుగుబాటు, విధ్వంసక కార్యకలాపాలు, వేర్పాటువాద కార్యకలాపాలు, సార్వభౌమాధికారం లేదా ఐక్యతకు విఘాతం కలిగించడం వంటి నేరాలను ఇందులో చేర్చారు. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే జీవితఖైదు శిక్షతో పాటు జరిమానా విధించే నిబంధనను ఇందులో పొందుపర్చారు. కాగా, నిందితులకు శిక్ష విధించడం కన్నా బాధితులకు న్యాయం చేయడమే కొత్త చట్టాల లక్ష్యమని బిల్లులపై చర్చ సందర్భంగా పార్లమెంట్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. విస్తృత సంప్రదింపులు జరిపిన తర్వాత బిల్లులను రూపొందించినట్లు తెలిపారు. సభ ఆమోదం కోసం తీసుకొచ్చే ముందు బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తాను పరిశీలించినట్లు అమిత్ షా వెల్లడించారు. తాజా చట్టాలతో బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాలు కనుమరుగు కానున్నాయి. కొత్త చట్టాలతో భారతదేశంలో నవశకం ప్రారంభం కానుందని ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## ఎన్నికల వేళ జగన్ కొత్త పథకాలు

ముఖ్య నేతల మధ్య చర్చ జరుగుతోంది. దీనిని అమలు చేయటం లేదా స్పష్టమైన హామీ ద్వారా ప్రతిపక్షాలను పూర్తిగా ఆత్మరక్షణలోకి నెట్టాలనేది సీఎం వ్యూహంగా తెలుస్తోంది. 2014 లో చంద్రబాబు పవన్ కల్యాణ్ కలిసి ప్రచారం చేసిన సమయంలో రైతు రుణమాఫీ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత అమల్లో షరుతులు పెట్టి పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. ఇప్పుడు తాను చెప్పిందే చేస్తానని చేసేదే చెబుతానంటూ రైతు రుణమాఫీ విషయంలో జగన్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

### మహిళల కోసం పథకాలు

ఇదే సమయంలో ఏపీలోనూ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. దీని పైన అధికారులు కసరత్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. రిపోర్ట్ ఆధారంగా ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. విద్యుత్ విషయంలోనూ పేదలకు వెసులుబాటు కలిగించే నిర్ణయాల పైన చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. జనవరి 1 నుంచి రూ 3 వేల కు పెన్షన్ పెంపుతో పాటుగా అదే నెలలో మహిళలకు ఆసరా, భరోసా పథకాల అమలుకు నిర్ణయించారు. సంక్రాంతి వేళ కొత్త పథకాలను జగన్ ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. పాజిటివ్ ఓట్ ను నమ్ముకున్న జగన్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్నికల వేళ సంచలనంగా మారటం ఖాయం.

## మోదీ చేతికి ఆ చిట్టా

ఫ్యాక్టరీ, ఖాజీపేట్ స్టీల్ కోచ్ ఫ్యాక్టరీ, ఏపీతో నెలకొన్న నదీ జలాల పంపకాల వివాదం, బకాయి నిధుల విడుదల వంటి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మోదీకి అందజేస్తారని సమాచారం.నేడు ఉదయం హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో వారు ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. సాయంత్రం 4:30 గంటలకు మోదీతో సమావేశమౌతారు. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ పెద్దలను కూడా కలవనున్నారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను హైకమాండ్‌కు వివరించనున్నారు. ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన విషయంపై కూడా కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించనున్నారు. అయితే వీటిని భర్తీ చేయాలంటే ముందుగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉందనే విషయాన్ని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఫిబ్రవరి/మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపిక విషయంపైనా చర్చిస్తారు. అటు నుంచి రేపు నాగ్‌పూర్‌లో జరిగే కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం, డిప్యూటీ సీఎంలు పాల్గొననున్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో సీఎం జగన్

ప్రార్థనలలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సాటి మనుషుల పట్ల ప్రేమ , నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ వంటి క్రీస్తు సందేశాలు మనలను సన్మార్గంలో నడిపించాలని, రాష్ట్ర ప్రజలపై క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపై 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను సీఎం జగన్ వైయస్ విజయమ్మ ఆవిష్కరించారు. సీఎం జగన్ తో పాటు ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారని ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని, తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని సీఎం జగన్ పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని సీఎం జగన్ పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షించారు.

## జగన్‌పై కొత్త అస్త్రాలు

పొత్తు వేళ అనూహ్యంగా జగన్ సిట్టింగ్ లను మారుస్తూ సామాజిక సమీకరణాలు తెర మీదకు తెచ్చారు. వైసీపీ, జనసేన సీట్ల ఖరారులో డైలమా వాతావరణం క్రియేట్ చేసారు. ఇదే సమయంలో చంద్రబాబు కౌంటర్ గా మైండ్ గేమ్ ప్రారంభించారు. కొంత కాలంగా టచ్ లో ఉన్న ప్రశాంత్ కిషోర్ ను ఇప్పుడు వ్యూహాత్మకంగా ఉండవల్లి నివాసానికి రప్పించారు. దీని ద్వారా నాడు జగన్ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రశాంత్ కిషోర్ తన వైపు వచ్చేసారనే అభిప్రాయం కలిగించే ప్రయత్నం చేసారు. కానీ, ప్రశాంత్ కిషోర్ కేవలం సలహాలు ఇవ్వటానికి మాత్రమే సిద్దమయ్యారని సమాచారం.

### మొన్న పీకే - నిన్న షర్మిల

ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహకర్తగా ఇక వ్యవహరించనని గతంలోనే ప్రకటించారు. ఇప్పుడు టీడీపీ ముఖ్యుల నుంచి పదే పదే వచ్చిన అభ్యర్దనల మేరకు టీడీపీకి సూచనలు చేయటం వరకు అంగీకరించారు. అయితే, గతంలో తామే విమర్శించిన ప్రశాంత్ కిషోర్ ను ఇప్పుడు చంద్రబాబు ఆహ్వానించటం పైన సొంత పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పవన్ కల్యాణ్ కు సీఎం సీటు షేరింగ్ పైన లోకేష్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా వైరల్ అయ్యాయి. వీటి నుంచి డైవర్ట్ చేయటానికే పీకేతో ఇప్పటి వరకు ఢిల్లీలో, జూమ్ ద్వారా జరిగిన సమావేశాలు ఇప్పుడు ఓపెన్ గా నిర్వహించినట్లు చెబుతున్నారు. ఇక, దీనికి కొనసాగింపుగా ఇప్పుడు షర్మిల క్రిస్మస్ కు పంపిన గిఫ్ట్ ల విషయంలోనూ లోకేష్ ట్వీట్ వైరల్ అవుతోంది.

### వైసీపీ పై మైండ్ గేమ్

షర్మిల క్రిస్మస్ వేళ నారా కుటుంబానికి గిఫ్ట్ లు పంపారు. నారా ఫ్యామిలీతో పాటుగా మరిన్ని రాజకీయ, సినీ ఫ్యామిలీలకు ఇదే తరహాలో గిఫ్ట్లు పంపారు. అయితే, జగన్ తో విభేదించి తెలంగాణలో కొత్త పార్టీ ఏర్పాటు ఇప్పుడు కాంగ్రెస్ కు దగ్గరైన షర్మిల ఇప్పుడు నారా ఫ్యామిలీకి గిఫ్ట్లు పంపటం రాజకీయంగా చర్చకు కారణమైంది. నాడు 2019 ఎన్నికల్లో బైబై చంద్రబాబు నినాదం షర్మిల బలంగా వినిపించారు. ఇప్పుడు షర్మిల గిఫ్ట్లు పంపిన విషయాన్ని లోకేష్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించటం కూడా టీడీపీ మైండ్ గేమ్ లో భాగంగా కనిపిస్తోంది. దీంతో, జగన్ తో విభేదించిన వారు రాజకీయ వ్యతిరేకులను కూడగట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనేది చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, జగన్ ను ఓడించటానికి చంద్రబాబు ఇంత మందితో రావాల్సి వస్తుందని అయినా జగన్ దే గెలుపు అంటూ వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## కీలక దశలోకి ఆదిత్య ఎల్1

తేడా వచ్చినా అసలుకే ముప్పు తప్పదు. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు పకడ్బందీ వ్యూహంతో హాలో ఆర్బిట్ లోకి దీన్ని చొప్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సౌర వాతావరణం, సౌర అయస్కాంత తుఫానులు, భూమిపై పర్యావరణం వాటి ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఆదిత్య ఎల్ 1ను పంపారు. ఆదిత్య ఎల్ 1ను హాలో కక్ష్యలోకి విజయవంతంగా చొప్పించడం కోసం ఇస్రో టీమ్ తప్పనిసరిగా అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. అంతరిక్ష నౌక స్థానం, వేగాన్ని నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రణాళికాబద్ధమైన మార్గం నుండి ఏదైనా వ్యత్యాసాలను ఎదుర్కోవడానికి ఆన్‌బోర్డ్ థ్రస్టర్‌లను ఉపయోగించి సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. వీటికి అదనంగా విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్, సోలార్ అల్ట్రా వయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ తో సహా స్పేస్‌క్రాఫ్ట్ సాధనాలు సూర్యుడు విడుదల చేసే తీవ్రమైన రేడియేషన్, కణాల నుండి తప్పనిసరిగా రక్షణ పొందాలి

## లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ రేసులో ఉండదు

మాట్లాడారు.

### తెలంగాణలోనే వద్దంటే ఇక లోక్‌సభకు ఓటేస్తారా.?

బీఆర్‌ఎస్ ప్రాంతీయ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఎంపీ ఎన్నికలంటేనే మోదీ ఎన్నికలనే భావన ప్రజల్లో ఉంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం ఖాయం. బీఆర్‌ఎస్ డిపాజిట్లు గల్లంతు కావడం తథ్యమని జోస్యం చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఓడించినా కేసీఆర్ కొడుకుకు అహంకారం తగ్గలేదు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా భ్రమలో ఉంటూ మాట్లాడుతున్నాడు. శ్వేత పత్రం, స్వేద పత్రం అంటు అక్షరాలు మార్చి ఒకరికొకరు పత్రాలు రిలీజ్ చేసుకుంటున్నారని మండిపడ్డారు.

### 50 లక్షల కోట్ల ఆస్తులు సృష్టిస్తే అప్పులు ఎందుకు.?

బీఆర్‌ఎస్ ప్రభుత్వ 50 లక్షల కోట్ల ఆస్తులు సృష్టిస్తే తెలంగాణలో 6.75 లక్షల కోట్ల అప్పులు ఎట్లా చేశారు?. భూములెందుకు అమ్ముకున్నడు?, జీతాలెందుకు ఇవ్వలేపోయిండు?. బహుశా కేసీఆర్ కుటుంబమే తెలంగాణను అడ్డుపెట్టుకుని 50 లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకుని విదేశాల్లో పెట్టుబడులు పెట్టుకున్నట్లున్నరని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన నిధులను డైవర్ట్ చేసిందెవరు?, వైకుంఠధామాలు సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే. జాతీయ రహదారుల నిధులన్నీ కేంద్రానివే. చివరకు పంచాయతీలకు ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించి సర్పంచులకు బిల్లు ఇవ్వకుండా దివాళా తీయించారని కేటీఆర్‌పై మండిపడ్డారు.

### ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ చప్పాలి.?

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 6 లక్షల 75 కోట్ల రూపాయల అప్పుల్లో మునిగి ఉంది. జీతాలివ్వలేని పరిస్థితుల్లో ఉంది. అయినా 6 గ్యారంటీలంటూ కాంగ్రెస్ హామీలిచ్చింది. అసలు అప్పులను ఎట్లా తీరుస్తారని ప్రశ్నించారు. 6 గ్యారంటీల అమలుకు నిధులెక్కడి నుండి తీసుకొస్తారు?, మీ ప్రణాళిక ఏమిటి?, సంపదను ఏ విధంగా సృష్టిస్తారు?, అప్పుల ఊబిలో చిక్కుకున్న తెలంగాణను ఎట్లా గట్టెక్కిస్తారో ప్రజలకు వివరించాలి?. ఈ విషయంలో ప్రజల్లో అనేక సందేహాలున్నాయి?. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.

## సన్‌బర్న్ వివాదంలో బుక్‌మైషో నిర్వాహకులపై కేసు

ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు ఈవెంట్ నిర్వాహకుల్ని, బుక్ మై షో ప్రతినిధుల్ని పిలిపించి గట్టిగా మందలించారు. నిబంధనలు పాటించాల్సిందేనని, హద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యూ ఇయర్ ఈవెంట్ల కోసం పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

### 'సన్ బర్న్'కు అనుమతి లేదు

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 'సన్ బర్న్' ఈవెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, అయితే అనుమతి ఇవ్వలేదని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి స్పష్టం చేశారు. మాదాపూర్ లోని హైటెక్ సిటీ సమీపంలో ఈవెంట్ నిర్వహణకు నిర్వాహకులు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. అయితే, ఇది ఇతర నగరాల్లో జరిగే సన్ బర్న్ లాంటి వేడుక కాదని, అందుకే అనుమతి నిరాకరించామని వెల్లడించారు.

మరోవైపు, ఈవెంట్ కు అనుమతి లేకున్నా ఆన్ లైన్ లో టికెట్లు విక్రయించడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఆదివారం జరిగిన కలెక్టర్లు, ఎస్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్ బర్న్ ఈవెంట్ కు ఎవరు అనుమతిచ్చారని, ఆన్ లైన్ లో బుకింగ్స్ ఎలా ప్రారంభించారని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పందించిన పోలీస్ ఉన్నతాధికారులు ఈవెంట్ నిర్వాహకులు, బుక్ మై షో ప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అనుమతి లేకుండా ఆన్ లైన్ లో టికెట్లు విక్రయించడంపై బుక్ మై షోతో పాటు 'సన్ బర్న్' ఈవెంట్ నిర్వాహకులపైనా ఛీటింగ్ కేసు నమోదు చేశారు.

### అసలేంటీ 'సన్ బర్న్'.?

'సన్ బర్న్' అనేది భారీ సంగీత వేడుక. న్యూ ఇయర్ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ ఈవెంట్ నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో మద్యం అనుమతి ఉంటుంది. గతంలో గచ్చిబౌలి, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో సన్ బర్న్ ఈవెంట్స్ జరిగాయి. ఈ కార్యక్రమాల్లో డ్రగ్స్ వాడుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. తాజాగా సీఎం ఆదేశాలతో పోలీసులు వీటిపై మరింత ఫోకస్ పెట్టారు. అనుమతి లేకుండా న్యూ ఇయర్ ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

### పబ్బులకు హెచ్చరికలు

నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలనుకునే వారికి ఇప్పటికే నియమ నిబంధనలు ఇప్పటికే జారీ చేశామని మాదాపూర్ అదనపు డీసీపీ నంద్యాల నరసింహ రెడ్డి తెలిపారు.

ఈవెంట్స్ నిర్వహించే పబ్బులకు డ్రగ్స్ రాకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదే అని స్పష్టం చేశారు. ఈవెంట్ కు వచ్చే వారి ఐడీ కార్డు సహా బ్యాగులు తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని చెప్పారు. సీసీ టీవీ కెమెరాలు, పార్కింగ్ ప్రదేశాలు ఉండాలని, అధిక సంఖ్యలో పాసులు జారీ చెయ్యొద్దని పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎగ్జిబిషన్‌లో కరువైన రక్షణ..?

- కానరాని ఫైర్ సేఫ్టీ పరికరాలు
- ఎస్కేపింగ్ దారులు నిల్
- కాలం చెల్లిన పరికరాలతో ఎగ్జిబిషన్ నిర్వహణ
- నాసిరకం విద్యుత్ పరికరాలు
- పట్టించుకోని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు

**జగిత్యాల** కాలక్షేపం కోసం ఎగ్జిబిషన్ పోదామని ఎందరో ప్రజలు ఆలోచిస్తుండగా అక్కడ పొంచివున్న ప్రమాదం ప్రజల ఆలోచనలకు చిక్కడంలేదు. ప్రజలకు భద్రతతో ఎగ్జిబిషన్ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించాల్సినఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు నిర్లక్ష్యం నీడన సెదతీరుతుంటే ఎగ్జిబిషన్లో ఎప్పుడు ఏమవుతుందోనన్న ఆందోళన నెలకొన్న సంఘటన ఇది. జగిత్యాల జిల్లా కేంద్రాల్లోని కరీంనగర్ రోడ్డులో దసరా తరువాతఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. తొలితనే అక్కడికి వెళ్లిన ప్రజలను పాములు దర్శనమిచ్చినట్లు తెలిసింది. ఇలా ఏర్పాటైన ఎగ్జిబిషన్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలకు నీ ళ్లోదిలినట్లు తెలిసింది. వందలాది మందిసందర్శకులు వచ్చే ఈ ఎగ్జిబిషన్ లో కేవలం ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో ఉంచే చిన్నపాటి ఫైర్ సిలిండర్ నే ఏర్పాటు చేయడం కనిపిస్తోంది. ఎగ్జిబిషన్ నిబందనల ప్రకారం నాలుగు ఏక్సిట్ దారులుండాలనితెలుస్తోంది. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే అందులోని వారిని తక్షణమే బయటకీ పంపించేందుకు తోడ్పడుతుందని సమాచారం. కాగా ఈ ఎగ్జిబిషన్ లో కేవలం ఒకదారి మాత్రమే ఎగ్జిబిషన్ నిబంధనలక్రిందికి సరిపోతుందన్నటు తెలుస్తోంది. అలాగే చిన్న చిన్న బకిట్లలో ఇసుక వుండాలన్న నిబంధనలు ఉన్నా వాటి అమలు ఎగ్జిబిషన్లో కానరావడం లేదన్నట్లు తెలుస్తోంది. అలాగే ఎగ్జిబిషన్లో నాలుగుదిక్కులా నాలుగు ఐదు వందల లీటర్ల నీటి డ్రంబులలో నీటి నిల్వ ఉంచి వీటిని ఎత్తైన స్టాండులపై అమర్చాలని ఎప్పుడైనా అగ్నిప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్లు వచ్చే వరకు మంటలను ఆర్పేందుకు సిద్ధంగాఉంచాలన్నట్లు నిబంధన ఉన్నట్లు తెలిసింది. కానీ ఎగ్జిబిషన్లో ఇలాంటి ఏర్పాట్లు ఎక్కడ కానరావడం లేదన్నట్లు తెలిసింది.ఇలాంటి ఏర్పాట్లు లేకుండానే ఎగ్జిబిషన్ కొనసాగుతుండగా ఫైర్ అధికారులుపట్టిచుకొన్న దాఖలాలు కనిపిస్తలేదన్నట్లు తెలుస్తోంది. ఇక నాణ్యమైన విద్యుత్ వైర్లతో పూర్తి ఎగ్జిబిషన్ కీ విద్యుత్ సరఫరా బోర్డు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నా ఇక్కడ ఆ నిబంధనకు నీళ్లొదినట్లుతెలుస్తోంది. నాసిరకం, పురాతన వైర్లతోనే ఎగ్జిబిషన్లో విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఇక వినియోగదారుల కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్ వంటి పురాతనపరికరాలతోనే కోనసాగిస్తూ ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ పరికరం లింక్ తెగిపోంతుందోనన్న భయంతో ప్రజలు తమ సంతోషాన్ని భయం భయం గాపంచుకొంటున్నారు. ఇక ప్రతి వస్తువు ధర మార్కెట్ ధరకు ఎక్కువగా ఉన్నట్లు పలువురు సందర్శకులు అంటున్నారు. గతంలో వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లలో జరిగిన అగ్నిప్రమాదాలను గుర్తించి ఎగ్జిబిషన్నిర్వణకు ప్రభుత్వాలు రూపొందించిన నిబంధనల ప్రకారం ఎగ్జిబిషన్ నిర్వహణ కొనసాగేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### - జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల** శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దీవెనతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు.. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని,కొండగట్టుఅంజన్న స్వామి వార్లను జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకొని కొడెనుకట్టి,ఆనంతరం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..ఈ సందర్భంగాఅర్చకులు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులకు స్వామి వారి ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.. ఈసందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూస్వామి దయతో అందరికీ సకల శుభాలను ప్రసాదించాలని,జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు..

## బీష్మపితామహుడు వాజ్ పేయి

**కోరుట్ల** భీష్మ పితామహుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అని భారతీయ జనతా పార్టీ పలువురు నాయకులు అన్నారు.. సోమవారం మాజీ ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పట్టణరాంనగర్ ఏరియా లోని అటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహానికి బీజేపీ కౌన్సిలర్ మాడవేణీ నరేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఆనంతరంస్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు..పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారతరత్న రాజకీయ చాణిక్యుడు నేటి రాజకీయ తరానికి భీష్మ పితామహుడు అటల్ బిహారి వాజ్ పేయి అన్నారు. ఆయన పాలనలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశ అభివృద్ధికి అటల్ బిహారీ జీ చేసిన సేవలు ఎనలేనిమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు, కోరుట్ల పట్టణ బిజెపి నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్, గిన్నెల అశోక్, ఆకుల రంజిత్, బింగి వెంకటేష్, ఓం ప్రకాష్, దామ రాజేష్, ఎర్ర రాజేందర్, కంటముఉదయ్, వల్లోజి నగేష్, నారవేణి అశోక్, ముల్క ఆంజనేయులు, గోపాల్, మేకల గణేష్, గుగ్గిళ్ళ అశోక్, దుర్గాప్రసాద్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్లపేల్లి సాగర్, ఐటి సెల్ ఇట్యాల నవీన్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, గుండేటి సాయి, ఉపాధ్యక్షులు కంతం శ్రీనివాస్ దమ్మ సంతోష్ రెడ్డి, రాగం శెట్టి సాయి, తదేల ప్రశాంత్, పంబాల్ల అజయ్, గుండేటి శివ, మైనార్టీ నాయకులు తహేర్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి 40 కుటుంబాలు టిడిపిలో చేరిక

**బద్వేలు** అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ కోనేటి పల్లె ఎస్సీ కాలనీ వైసీపీ నాయకులు దివంగత మంత్రి వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా లక్కిరెడ్డి నారాయణరెడ్డి పి రాజగోపాల్ రెడ్డి రఘురాం రెడ్డి నాగం సుబ్బారెడ్డి వేణుగోపాల్ రెడ్డి గంప సుబ్బయ్య మద్దెల నాగరాజు ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు

పాపుదిప్పు మల్లికార్జున్రెడ్డి బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు కే విజయమ్మ నివాసం వద్ద సోమవారంటీడీపీలో చేరారు స్థానిక వైసీపీ నాయకులు గుడి కట్టిస్తాం సిమెంట్ రోడ్డు డ్రైనేజీలు మీ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత కోనేటి పల్లె కాలనీకి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో టిడిపిలో చేరడం జరిగిందని వారు తెలిపారు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీకి అభివృద్ధి కార్యక్రమాలు ఖచ్చితంగా నెరవేరుస్తామని విజయమ్మ హామీ ఇచ్చారు

## నల్గొండ జిల్లాలో ఘోర ప్రమాదం ఐదుగురు మృతి

**నల్గొండ** నల్గొండ జిల్లా నిడమనూరు మండలం వెంపాడ్ స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాత్రి పది గంటల సమయంలో నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి ని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు..బైక్ నడుపుతున్న వ్యక్తి రమవత్ కేశవులు ను చూడటానికి వస్తున్న కుటుంబ సభ్యుల ఆటో ను ఢీకొట్టింది ట్యాంకర్.. ఆటోలో ఏడుగురు ప్రయనిస్తుండగా అందులో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది.

మృతులు రమావత్ కేశవులు, గణ్య, నాగరాజు, పాండ్య, బుజ్జి. మృతులు నిమానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లెవాని కుంట తండా కు చెందినవారు

# మళ్లీ బిజీ అవుతున్న నిత్యామీనన్



ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్‌కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్

# సితారతో మహేశ్‌బాబు చిత్రం..

## లైక్ కొట్టిన అర్జున్





తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రతి అగ్రనటుడికి సామజిక మాధ్యమాల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఉండటమే కాకుండా, వాళ్ళు పెట్టిన పోస్టులు వార్తలుగా కూడా అవుతూ ఉంటాయి. అలాగే తెలుగులో నటులకు వున్నన్ని అభిమాన సంఘాలు, అభిమానులు వేరే భాషా నటులకి లేవు. నటులకు లేకున్నా అభిమానులకు మాత్రం విభేదాలు ఉంటాయి. పక్కహీరోతో పోల్చి విమర్శలు చేస్తుంటారు. కలెక్షన్స్, రికార్డుల వలెనే ఈ అగ్ర నటుల మధ్య అంతరాలు వస్తూ ఉంటాయి అని అభిమానులు అనుకుంటూ వుంటారు. కానీ నిజానికి ఈ నటుల మధ్య ఎటువంటి విభేదాలు వుండవు. ప్రొఫెషనల్ గా వాళ్ళ మధ్య పోటీ ఉండొచ్చు ఏమో గానీ, నటులుగా వాళ్ళందరూ ఒకటే. ఇంతకు ముందు చాలామంది అదే విషయాన్నీ వేదికలమీద కూడా చెప్పారు, కానీ సామజిక మాధ్యమాల్లో మాత్రం అభిమానులు ఇతర నటుల్ని దూషించడం లాంటివి చేస్తూ వుంటారు. అయితే మా మధ్య అలాంటివి లేవని అల్లు అర్జున్ ద్వారా మరోమారు నిరూపించారు. మహేష్ బాబు తన కుమార్తె సితార పాపతో వున్న ఫోటో ఒకటి తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఆ పోస్టుకి అల్లు అర్జున్ లైక్ కొట్టారు, ఇప్పుడు ఇది వైరల్ అవుతోంది. అల్లు అర్జున్, మహేష్ బాబు పెట్టిన ఫోటోకి లైక్ కొట్టారు అని సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వస్తోంది. అల్లు అర్జున్ తో పాటు, సమంత, శృతి హాసన్, అడివి శేష్ ఇంకా చాలామంది ఈ ఫోటో కి లైక్ కొట్టారు. అయితే ఇలా ఒక స్టార్ పెట్టిన పోస్టుకి ఇంకో స్టార్ లైక్ కొట్టడం కూడా వైరల్ అవటం, అభిమానులని అలరించటం సంతోషమే కదా!

# సలార్ లైన్ వినగానే.. మెరుపులా అనిపించింది

## - చిత్రం ఒప్పుకోవడంపై ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'సలార్' సక్సెస్‌ని ఆస్వాదిస్తున్నారు. గత రెండు చిత్రాలు నిరుత్సాహపరచడంతో ఈ సినిమా విజయాన్ని, అన్ని రకాలుగా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గత వారం ప్రేక్షకుల ముందుకొచ్చి సక్సెస్‌బాటలో కొనసాగుతోంది. ఈ చిత్రం ఆయన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ చిత్రాల జాబితాలో చేరింది. తాజాగా ప్రభాస్ ఓ హాలీవుడ్ మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రం అంగీకరించడం వెనకున్న ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. సలార్ లైన్ వినగానే ఒక మెరుపులా అనిపించింది. కథ, దర్శకుడు నెరేట్ చేసిన తీరు ఎంతో నచ్చింది. అందుకే విన్న వెంటనే అంగీకరించా. ఇన్నేళ్ల నా జర్నీలో ఇదొక భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌తో కూడుకున్నది. 'బాహుబలి' నా కెరీర్‌కు ఒక బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఎంచుకున్న సినిమాలన్నీ కొత్తదనం ఉండేలా చూసుకున్నా. అందులో భాగంగానే 'సలార్'ను అంగీకరించా. నేటి ప్రేక్షకులు వైవిధ్యమైన కంటెంట్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా భారతీయ చిత్రాల గురించే చర్చించుకుంటోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని కాకుండా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అని గుర్తిస్తున్నారు. రాజమౌళి, ప్రశాంత్‌నీల్ వంటి దర్శకులతో పనిచేయడం అద్భుతమైన అనుభూతి. సలార్ పార్ట్ 1 చివరిలోనే రెండో భాగం ఉంటుందని స్పష్టం చేశాం. మొదటి పార్ట్‌తో పోలిస్తే రెండో పార్ట్ మరింత అద్భుతంగా ఉంటుంది. అంచనాలకు మించి ఉంటుందని ప్రభాస్ చెప్పారు. సినిమా టీమ్ ఊహించినట్లుగా అంచనాలను అందుకుందీ చిత్రం. వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ', సందీప్‌రెడ్డి వంగా తో 'స్పిరిట్'లో నటిస్తున్నారు. మారుతిలో ఓ చిత్రంతో బిజీగా ఉన్నారు.

# సలార్ నచ్చలేదన్న పాయల్ ఘోష్



మంచు మనోజ్ హీరోగా వచ్చిన ప్రయాణం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది బెంగాలీ భామ పాయల్ ఘోష్. ఆ తర్వాత తారక్ నటించిన ఊసరవెల్లి సినిమాలో కీలక పాత్ర పోషించింది. ఈ రోల్ పాయల్ ఘోష్‌కు మంచి పేరు తెచ్చిపెట్టింది. కానీ అవకాశాలు మాత్రం సో సోగానే వచ్చాయి. బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసిన ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఇక గత కొంత కాలంగా ఈమె సినిమాలకు దూరంగా ఉంటుంది. అయితే అప్పుడప్పుడు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ.. నెట్టింట తెగ సందడి చేస్తుంది ఈ భామ. తాజాగా ప్రభాస్ నటించిన సలార్ సినిమాపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రీసెంట్‌గా సలార్ సినిమా చూసిన పాయల్ ఘోష్.. తనకు సలార్ సినిమా నచ్చలేదని తెలిపింది. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రభాస్ అభిమానులు ఆమెను సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. తాజాగా ఈ ట్రోలింగ్‌పై పాయల్ స్పందిస్తూ.. నాకు సలార్ సినిమా నచ్చలేదంటే ప్రభాస్ నచ్చలేదని అర్థం కాదు. ప్రభాస్ అంటే నాకు చాలా ఇష్టం అంటూ అభిమానులకు కౌంటర్ ఇచ్చింది. కాగా.. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాను ఊపేస్తుంది.

# సలార్ మేకింగ్ వీడియో విడుదల



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'సలార్'బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ నటన మూవీకే హైలైట్ అని అభిమానులు చెబుతున్నారు. శ్రుతిహాసన్ కథానాయికగా నటించింది. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకురాగా.. బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చింది. ఇదిలా ఉంటే.. తాజాగా 'సలార్ మేకింగ్ వీడియోను చిత్రబృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. 'మేకింగ్ వీడియో ఆఫ్ సలార్ సీజ్‌ఫైర్' పేరిట ఈ వీడియో విడుదల చేయగా.. 'సీజ్‌ఫైర్'ను తీర్చిదిద్దడంలో టీమ్ చేసిన హార్డ్ వర్క్ కనిపిస్తుంది. ఇక సినిమాలో హైలైట్‌గా నిలిచిన పలు సన్నివేశాలను ఈ వీడియోలో చూడవచ్చు. మరోవైపు ప్రభాస్ స్టైలిష్‌గా ఇదివరకెన్నడూ కనిపించని మాస్ లుక్‌లో పక్కా ఎంటర్‌టైన్ మెంట్ అందించినట్లు తెలుస్తుంది.

# బందీగా వస్తోన్న ఆదిత్య ఓం





సింగిల్ క్యారెక్టర్‌తో సినిమాను నడిపించడం అంటే మామూలు విషయం కాదు. ఇలాంటి ప్రయోగమే టాలీవుడ్ హీరో ఆదిత్య ఓం చేయబోతున్నారు. 'లాహిరి లాహిరి లాహిరిలో' సినిమాతో నటుడిగా మంచి గుర్తింపు పొందిన ఆదిత్య ఓం.. ఆ తర్వాత డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ వస్తున్నారు. ఈసారి ఆదిత్య ఓం 'బందీ' అంటూ సరికొత్త కాన్సెప్ట్‌తో అందరినీ ఆకట్టుకునేందుకు రాబోతున్నారు. గల్లీ సినిమా బ్యానర్‌పై ఈ మూవీని వెంకటేశ్వరరావు దగ్గ, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో సినిమా కాన్సెప్ట్ గురించి చెప్పారు. ఒక సగటు మనిషి కోరుకునేవి ఎలా ఉంటాయో చూపించారు. ఏ మన్గి÷నా ఆహారం, నీరు, డబ్బు, స్వాతంత్య్రం కోరుకుంటారు. స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటాడు. అలాంటి వ్యక్తి జీవితంలో ఏర్పడిన ఘట్టాలనే బంధీగా రూపొందించారు. ఇక ఈ ట్రైలర్‌లో అన్ని రకాల ఎమోషన్స్‌ను ఆదిత్య ఓం చూపించారు. చివరకు నగ్నంగా కనిపించే షాట్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరచడం ఖాయం. అందుకే ఈ ట్రైలర్ ప్రస్తుతం వైరల్‌గా మారి టాప్‌లో ట్రెండ్ అవుతోంది. విశేషం ఏమిటంటే.. ఈ ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకపోవడం. ఈ చిత్రానికి వీరల్, లవన్, సుదేష్ సావంత్ సంగీతాన్ని అందించగా.. మధుసూధన్ కోట సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరించారు. దేశంలోని పలు అటవీ ప్రాంతాల్లో ఈ మూవీని షూట్ చేసినట్లుగానూ.. ఇందులో ఆదిత్య ఓం ఎలాంటి డూప్ లేకుండా అన్ని రకాల స్టంట్స్ చేసినట్లుగా మేకర్స్ చెప్పుకొచ్చారు. మూడేళ్లు కష్టపడి ఏడాదిలో ఉండే అన్ని రుతువుల్ని కవర్ చేస్తూ ఈ మూవీని షూట్ చేసినట్లుగా వారు పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణ మీద తీసిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న

# జిహెచ్ఎంసి అధికారులు

- బేకరీలు, హోటలలో వెంట్రుకలు, జిల్ల పురుగులు, కలుషిత ఆహార పదార్థాలు
- మొక్కుబడిగా చలాన్ వేసి చేతులు దులుపుకున్న అధికారులు
- ప్రజల ప్రాణాలు అంటే జిహెచ్ఎంసి అధికారులకు ఇంత చులకనా.?
- కాప్రా సర్కిల్ అధికారుల నిర్లక్ష్యానికి, అవినీతికి, అక్రమాలకు అంతం ఉండదా.?
- డిసి ముకుంద్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఎత్తని బాగోతం






**నాచారం (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి అధికారులకు గత ప్రభుత్వంలో పది సంవత్సరాల లో అవినీతి, ఆక్రమాలు, బాధ్యతారాహిత్యం బాగా అలవాటుగా మారింది. ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోరు, తీసుకున్న మొక్కుబడిగా ఉంటాయి. ఇంకో విషయం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అసలు ప్రజల, విలేకరుల ఫోన్ ఎత్తరు అంత పెద్ద ఆఫీసర్ అన్నమాట. అసలు ఫోన్ ఎత్తనంత బిజీగా ఉంటారు సార్. ఎంత సేవ చేస్తారో అంటే అంతా అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఇంత బాగా సేవ చేస్తారు అందుకోసమే చాలా బిజీగా ఉంటారు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఫోన్ కూడా ఎత్తనంత. కాప్రా సర్కిల్ అధికారులకు తోడు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఇక్కడ అధికారి కూడా ఫోన్ ఎత్తరు సమస్య వినరు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తే సమస్య తీర్చకుండానే తీర్చామంటూ తప్పుడు మెసేజ్లు పెడతారు ఇంత దరిద్రంగా ఉంది జిహెచ్ఎంసి అధికారుల పాలన అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల ఫోన్ ఎత్తని డిసి మనకు అవసరమా.?

నాచారంలోని కె ఎస్ బేకరీ యాజమాన్యం పురుగులు తో నిండిన కేకులు అమ్ముతున్నారని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కె ఎస్ బేకరీ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న జిహెచ్ఎంసి అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కస్టమర్లకు పురుగుల కేకులు ఇస్తున్న కె ఎస్ బేకరీ యాజమాన్యం పై గతంలో ఫిర్యాదులు వచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని కె ఎస్ బేకరీ యాజమాన్యానికి కాప్రా సర్కిల్ మెడికల్ ఆఫీసర్ మొక్కుబడికా కేవలం తూతూ మంత్రంగా రూ. 7000 చాలన్ తో సరిపెట్టిన అధికారల తీరుపై వినియోగదారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బేకరీ ని సీజ్ చేయకుండా అధికారులు కేవలం 7000 చలన వేసి చేతులు దులుపుకోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటమే అన్నారు. కాప్రా సర్కిల్ లోని హోటల్ లలో బేకరీలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఏమాత్రం పరిశుభ్రంగా ఉండడం లేదని పలుమార్లు ప్రముఖ దినపత్రికలలో, టీవీ ఛానల్లో కథనాలు వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ప్రజలు వాపోతున్నారు. ప్రజలకు ఏమైతే మాకేంటి తమకు అందవలసిన నెల నెల మామూళ్లు అందుతుంది కదా అనే ధోరణిలో జిహెచ్ఎంసి అధికారులు. హోటళ్లలో బిర్యానీలో బొద్దింకల బిర్యానీ ఇవ్వడం బేకరీలలో పురుగుల కేకులు ఇవ్వడం చూస్తుంటే కాప్రా సర్కిల్ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. పురుగుల కేకు తిని ప్రజలు చావక ముందే అధికారులు మేల్కొని ఇలాంటి బేకరీల పైన కేవలం చలాన్ లకె పరిమితం కాకుండా ఇలాంటి బేకరీల పైన కఠినమైన చర్యలు తీసుకోని బేకరీని సీజ్ చేసి బేకరీ యాజమాన్యంపై చట్టబద్ధంగా చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడవలసిందిగా అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు. కాప్రా సర్కిల్ అధికారుల తీరు అంటేనే అవినీతి, అక్రమాలకు, బాధ్యతరాహిత్యానికి, నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ ఎందుకంటే ఇక్కడ జరగని అవినీతి, భారీ అక్రమ నిర్మాణాలు, భారీ అక్రమ షెడ్లు గ్రేటర్ హైదరాబాద్ లో ఎక్కడ జరగవు. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, విజిలెన్స్ అధికారులు నిద్రపోతున్నారు అని అనుమానాలు కలుగుతున్నాయి. ప్రజా పాలన అందిస్తా అన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జోక్యం చేసుకొని అసలు కాప్రా సర్కిల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. జిహెచ్ఎంసిలో అధికారుల అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని కాప్రా సర్కిల్ అవినీతి అక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకొని ఇక్కడ ఉన్నటువంటి అధికారుల పైన చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. వెంటనే అవినీతి ఆక్రమాలు ప్రోత్సహిస్తున్న అధికారులను విధుల నుంచి తొలగించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. అవినీతి తో కంపు కొడుతున్న కాప్రా సర్కిల్ ని అవినీతి రహిత సర్కిల్ గా మారుస్తారని ఆశిద్దాం.

# ఎగ్జిబిషన్లో కరువైన రక్షణ.?

- కానరాని ఫైర్ సేఫ్టీ పరికరాలు
- ఎస్కేపింగ్ దారులు నిల్
- కాలం చెల్లిన పరికరాలతో ఎగ్జిబిషన్ నిర్వహణ
- నాసిరకం విద్యుత్ పరికరాలు
- పట్టించుకోని ఫైర్ డిపార్ట్మెంట్






జగిత్యాల (ప్రశ్న న్యూస్) కాలక్షేపం కోసం ఎగ్జిబిషన్ పోదామని ఎందరో ప్రజలు ఆలోచిస్తుండగా అక్కడ పొంచివున్న ప్రమాదం ప్రజల ఆలోచనలకు చిక్కడంలేదు. ప్రజలకు భద్రతతో ఎగ్జిబిషన్ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిన ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు నిర్లక్ష్యం నీడన సెదతీరుతుంటే ఎగ్జిబిషన్లో ఎప్పుడు ఏమవుతుందోనన్న ఆందోళన నెలకొన్న సంఘటన ఇది. జగిత్యాల జిల్లా కేంద్రాల్లోని కరీంనగర్ రోడ్డులో దసరా తరువాత ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. తొలితనే అక్కడికి వెళ్లిన ప్రజలను పాములు దర్శనమిచ్చినట్లు తెలిసింది. ఇలా ఏర్పాటైన ఎగ్జిబిషన్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలకు నీ ల్లోదిలినట్లు తెలిసింది. వందలాది మంది సందర్శకులు వచ్చే ఈ ఎగ్జిబిషన్ లో కేవలం ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో ఉంచే చిన్నపాటి ఫైర్ సిలిండర్ నే ఏర్పాటు చేయడం కనిపిస్తోంది. ఎగ్జిబిషన్ నిబందనల ప్రకారం నాలుగు ఏక్సిట్ దారులుండాలని తెలుస్తోంది. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే అందులోని వారిని తక్షణమే బయటకీ పంపించేందుకు తోడ్పడుతుందని సమాచారం. కాగా ఈ ఎగ్జిబిషన్ లో కేవలం ఒకదారి మాత్రమే ఎగ్జిబిషన్ నిబంధనల క్రిందికి సరిపోతుందన్నటు తెలుస్తోంది. అలాగే చిన్న చిన్న బకిట్లలో ఇసుక వుండాలన్న నిబంధనలు ఉన్నా వాటి అమలు ఎగ్జిబిషన్లో కానరావడం లేదన్నట్లు తెలుస్తోంది. అలాగే ఎగ్జిబిషన్లో నాలుగు దిక్కులా నాలుగు ఐదు వందల లీటర్ల నీటి డ్రంబులలో నీటి నిల్వ ఉంచి వీటిని ఎత్తైన స్టాండులపై అమర్చాలని ఎప్పుడైనా అగ్నిప్రమాదం జరిగితే ఫైర్ ఇంజన్లు వచ్చే వరకు మంటలను ఆర్పేందుకు సిద్ధంగా ఉంచాలన్నట్లు నిబంధన ఉన్నట్లు తెలిసింది. కానీ ఎగ్జిబిషన్లో ఇలాంటి ఏర్పాట్లు ఎక్కడ కానరావడం లేదన్నట్లు తెలిసింది. ఇలాంటి ఏర్పాట్లు లేకుండానే ఎగ్జిబిషన్ కొనసాగుతుండగా ఫైర్ అధికారులు పట్టిచుకొన్న దాఖలాలు కనిపిస్తలేదన్నట్లు తెలుస్తోంది. ఇక నాణ్యమైన విద్యుత్ వైర్లతో పూర్తి ఎగ్జిబిషన్ కీ విద్యుత్ సరఫరా బోర్డు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నా ఇక్కడ ఆ నిబంధనకు నీళ్లొదినట్లు తెలుస్తోంది. నాసిరకం, పురాతన వైర్లతోనే ఎగ్జిబిషన్లో విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఇక వినియోగదారుల కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్ వంటి పురాతన పరికరాలతోనే కోనసాగిస్తూ ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ పరికరం లింక్ తెగిపోంతుందోనన్న భయంతో ప్రజలు తమ సంతోషాన్ని భయం భయం గా పంచుకొంటున్నారు. ఇక ప్రతి వస్తువు ధర మార్కెట్ ధరకు ఎక్కువగా ఉన్నట్లు పలువురు సందర్శకులు అంటున్నారు. గతంలో వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లలో జరిగిన అగ్నిప్రమాదాలను గుర్తించి ఎగ్జిబిషన్ నిర్వణకు ప్రభుత్వాలు రూపొందించిన నిబంధనల ప్రకారం ఎగ్జిబిషన్ నిర్వహణ కొనసాగేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.



## చలికి వనికిపోతున్న

# జిల్లా ప్రజలు

**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** తీవ్రమైన చలితో జగిత్యాల జిల్లా ప్రజలు వనికి పోతున్నారు. గత కొద్దిరోజులుగా తీవ్రమైన చలితో బాధపడుతున్న జగిత్యాల జిల్లా ప్రజలకు నాలుగు రోజుల నుంచి చలి మరింత తీవ్రవం కావడంతో హడలెత్తిపోతున్నారు. ఇక నిరశ్రాయులు, యాచకుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రహదారుల ప్రక్కన రాత్రి, ఉదయం పూట చలిమంట కాగుతూ చలి నుండి ఉపశమనం పొందుతున్నారు. కొద్ది రోజులు ఉష్ణోగ్రతలు మరింత పడిపోయి చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిస్తున్న కారణంగా ప్రజలు తమ ఇళ్లలో ఉన్న చిన్న పిల్లలు, వృద్ధుల గురించి ఆందోళన చెందుతున్నారు. ఇక ఉదయం, రాత్రిపూట వ్యాపారాలు, కార్యాలయాల్లో విధులు, అఫీసర్లు, సిబ్బంది, రోజు వారీ కూలీలు చాలామంది ఉలన్ స్వెట్టర్లు, మంకీ క్యాప్ వంటి వాటిని ధరిస్తూ చలి నుండి రక్షణ పొందుతున్నారు. ఏమైనాప్పటికీ చలి తీవ్రత వల్ల ఉదయం బయటకు రావాలంటే జంకుతున్నారు. నలుగురు కలిస్తే చాలు చలి ఎక్కువగా ఉంది,కదా,అనుకుంటు చర్చించుకుంటారు.

## వాజ్‌పేయికి నేతల

# ఘనంగా నివాళి

- స్మృతివనం వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళులు
- మంత్రులు, బిజెపి నేతలు ఘనంగా పుష్పాంజలి





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 98వ జయంతి సందర్భంగా యావత్ భారతం ఆయన్ని స్మరించుకుంది. ఢిల్లీలో వాజ్‌పేయ్ స్మృతివనం వద్ద ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మంత్రులు,రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, స్పీకర్ ఓం బిర్లా తదితరులు పుష్పాంజలి ఘటించారు. ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ వేదికగా వాజ్‌పేయికి నివాళు ల ర్పించారు. భారతదేశాన్ని బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి అటల్ బిహారీ వాయిపేయి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవ మనందరికీ స్ఫూర్తిదాయకం. వాజ్ పేయి చేసిన అభివృద్ధి పనులను లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వాజ్‌పేయికి నివాళు లర్పించారు. భరతమాత వైభవాన్ని తిరిగి తీసుకు రావడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న అటల్ జీ తిరుగులేని సూత్రాలతో దేశంలో సుపరిపాలన అందించారని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి తన దృక్పథాన్ని సాకారం చేయడం ద్వారా భారత రాజకీయాలకు కొత్త మార్గాన్ని అందించారని తెలిపారు. అద్వితీయ దేశభక్తుడైన అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళు ర్పించారు. ప్రధానిగా అటల్ దూరదృష్టితో తీసుకున్న అనేక నిర్ణయాలు.. నేడు బలమైన భారతదేశానికి పునాది అని చెప్పారు. వాజ్ పేయి చేసిన సేవలను స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 'సుపరిపాలన దినోత్సవాన్ని' ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటుంది. అందరికీ సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలని చెప్పారు. వాజ్ పేయి అనగానే 1998లో పోఖ్రాన్ అణుపరీక్ష, 1999 కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం ప్రతి భారతీయుడి మదికి గుర్తుకొస్తాయి. అయితే ప్రధాని వాజ్ పేయి హయాంలోనే 2001 డిసెంబర్‌లో పార్లమెంటు భవనంపై దాడి జరిగింది. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో, ఢిల్లీ-లాహోర్ బస్సు సర్వీస్ ఫిబ్రవరి 1999లో ప్రారంభించబడింది. ఇది భారతదేశం, పాకిస్తాన్ మధ్య సంబంధాలలో ఒక చారిత్రాత్మక చర్య అంటూ ప్రశంసలు అందుకుంది. ఎమర్జెన్సీ తర్వాత 1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో జనతా పార్టీ విజయం సాధించింది. మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా అటల్ బిహారీ వాజ్ పేయి పనిచేశారు. ఆ సమయంలో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో హిందీ భాషలో ప్రసంగించిన మొదటి నాయకుడు వాజ్‌పేయి. అప్పటి వరకూ ఈ ప్రపంచ వేదికపై ఎవరూ హిందీలో ప్రసంగం చేయలేదు. వాజ్‌పేయిని భారత ప్రభుత్వం మార్చి 27, 2015న దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'తో సత్కరించింది. భారతీయ జనతా పార్టీని విజయ శిఖరాలకు చేర్చడంలో వాజ్‌పేయి పాత్ర చాలా ముఖ్యమైనది. 1990వ దశకంలో, వాజ్‌పేయి బీజేపీ ముఖ్యమైన వ్యక్తిగా మారారు. 1996లో కేంద్రంలో మొదటిసారిగా.. బీజేపీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. అప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం 13 రోజులు మాత్రమే ప్రధానమంత్రిగా పదవిలో ఉన్నారు. పార్లమెంటులో పూర్తి మెజారిటీ రాకపోవడంతో ఆయన ప్రభుత్వం పడిపోయింది. అయితే, 1998లో అటల్ మళ్లీ ప్రధానమంత్రి పదవికి ఎన్నికయ్యారు. అనంతరం 1999 నుంచి 2004 వరకు మూడోసారి భారత ప్రధానిగా ఉన్నారు. వాజ్ పేయి 1957లో తొలిసారిగా ఉత్తరప్రదేశ్‌లోని బలరాంపూర్ నుంచి జనసంఘ్ టిక్కెట్‌పై గెలిచి లోక్‌సభకు చేరుకున్నారు. అనంతరం అటల్ బిహారీ వాజ్‌పేయి గ్వాలియర్, న్యూఢిల్లీ, లక్నో నుంచి 10 సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వాజ్‌పేయి 1924 డిసెంబర్ 25న గ్వాలియర్‌లోని షిండే కా బడా ప్రాంతంలో జన్మించారు. తల్లిదండ్రులు కృష్ణ బిహారీ వాజ్‌పేయి, కృష్ణ బాజ్‌పేయి. అటల్ తండ్రి ఉపాధ్యాయుడు. అటల్ బిహారీకి ముగ్గురు అన్నలు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స తీసుకుంటూ 16 ఆగస్టు 2018న వాజ్‌పేయి మరణించారు.

# లోక్‌సభ ఎన్నికలపై బిజెపి నజర్

## - 28న హైదరాబాద్‌కు అమిత్ షా రాక



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. మొనసటి అసెంబ్లీలో 8 సీట్లు సాధించడంతో పాటు, ఓట్ల శాతం పెరగడంతో బిజెపిలో ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో గతం కన్నా ఎక్కువ సీట్లు సాధించడంపై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఈనెల 28వ తేదీన కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్ కలాన్‌లో పార్లమెంట్ ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అదే రోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేతను నిర్ణయించనున్నారు. తెలంగాణా రాష్ట్రంలో పన్నెండు పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచింది. ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సీనియర్లు కిషన్ రెడ్డి, డీకే అరుణ, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, జితేందర్ రెడ్డి, చాడా సురేష్ రెడ్డి, కొండా, బూర నర్సయ్య గౌడ్ తదితరులు సిద్ధమవుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588